19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

మంగళవారం 2 డిసెంబరు 2025


# పించన్ల అమలులో మనదే తొలిస్థానం

## ఒక్క స్పౌజ్ పెన్షన్ కూడా ఇవ్వలేని గత ప్రభుత్వం
## రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్న కూటమి
## ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని సంక్షేమ ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇచ్చేందుకే రూ.34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం, మైలవరం గ్రామ పంచాయితీ పరిధి లోని ఏలేశ్వరపాలెంలో సోమవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంక్షేమ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి లబ్ధిదారుల కు పెన్షన్లను అందజేశారు. ప్రభుత్వ పథకాలు అన్నీ అందుతున్నాయా సచివాలయ సిబ్బంది సరిగా ఇస్తున్నారా అంటూ ప్రజల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం స్పౌంజ్ పింఛన్లను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు లక్ష ఎనిమిది వేల స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసినట్లు వివరించారు. సంక్షేమ పథకాల అమలుకు కేరాఫ్‌గా సీఎం చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

మిగతా 8లో

# కూటమి పాలనలో ప్రజలంతా సంతోషం

## ఆర్థిక కష్టాల్లోనూ ఆగని సంక్షేమ పథకాలు - అర్హులందరికి ప్రభుత్వ పథకాలు
## శివపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీలో మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : పేదల సంక్షేమమే లక్ష్యంతో ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం మండలంలోని మల్లవరప్పాడు పంచాయతీ పరిధిలోని శివపురం గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా. శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ శివపురం గ్రామా పరిధిలో 69 మందికి 2.86 లక్షల రూపాయలు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో 2,83,200 మందికి ప్రతి నెలా 124.74 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తుండగా రాష్ట్రంలో సుమారు 63 లక్షల మంది పేదలకు 2,722 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇంతకు ముందు 3వేల రూపాయలు ఉన్న పెన్షన్‌ని 4వేల రూపాయలకు పెంచడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం

మిగతా 8లో





ఒంగోలు నగరంలోని 12వ డివిజన్ మరాఠిపాలెంలో ఇంటింటికి వెళ్లి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, మేయర్ సుజాత, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్

# మాగుంట సుబ్బరామన్న సేవలు చిరస్మరణీయం

## ఒంగోలులో స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 30వ వర్ధంతి వేడుకలు
## నివాళులర్పించిన మంత్రులు స్వామి, గొట్టిపాటి, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, కూటమి నేతలు, అభిమానులు





8 లో...




8 లో...

## అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

# వల్లూరమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- తల్లి కరుణ, ఆశీర్వాదంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ఘనంగా వల్లూరమ్మ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం





టంగుటూరు, మేజర్‌న్యూస్ : భక్తుల కోర్కెలు తీర్చే మహిమ గల తల్లి వల్లూరమ్మ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వల్లూరులో వల్లూరమ్మ తల్లి దేవాలయంలో జరిగిన ఆలయ ధర్మ కర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీర్చే మహిమ గల తల్లి వల్లూరమ్మ, ఈ ప్రాంతంలో కొన్ని వందల సంవత్సరాల భక్తుల పూజలందుకుంటూ, ప్రజలను, పశుసంపదను వ్యాధిబాధల నుండి, దుష్టశక్తుల నుండి కాపాడే చల్లనితల్లిగా వల్లూరమ్మ తల్లి విరాజిల్లుతోంది. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వల్లూరమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. వల్లూరమ్మ తల్లి కరుణ, ఆశీర్వాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని మంత్రి స్వామి

మిగతా 8లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి: దేవరకొండ రాము

సూర్య ప్రతినిధి బాపట్ల

బాపట్ల జిల్లా: బాపట్ల జిల్లాలోని గురుకుల పాఠశాలలు మరియు ఇంటిగ్రేటెడ్ గిరిజన హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా ప్రెసిడెంట్ దేవరకొండ రాము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ భవన విశిష్ట కు వినతిపత్రంకు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా విద్యార్థులకు ప్రస్తుతం ఇస్తున్న భోజన భత్యం (%ణఅవ్ జష్ణుతీస్త్రవం%) ప్రస్తుత ధరలకు ఏ మాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాలేజీ విద్యార్థులకు రూ. 56, 10వ



తరగతి విద్యార్థులకు రూ. 46, మరియు 3వ తరగతి విద్యార్థులకు రూ. 42 చొప్పున ప్రభుత్వం డైట్ ఛార్జీలు ఇస్తోంది. అందువల్ల, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, ప్రతి విద్యార్థికి రోజుకు రూ. 100 చొప్పున భోజన భత్యాన్ని కేటాయించాలని, తద్వారా నెలకు కనీసం రూ. 3000 అందించాలని ఎన్.టి.ఎఫ్. డిమాండ్ చేసింది.

మరొక ముఖ్యమైన సమస్యను ప్రస్తావిస్తూ, 10వ తరగతి పూర్తయిన తర్వాత మహిళా విద్యార్థినులు ఇంటర్మీడియట్ విద్య కోసం వేరే ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుందని, దీనివల్ల వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, బాపట్ల జిల్లాలోని చీరాల లేదా బాపట్ల పట్టణంలో గిరిజన విద్యార్థినుల కోసం ఒక ప్రత్యేక జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలన్ని ఒటినీ పరిష్కరించాలని కోరుతూ, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రతినిధులు ఇప్పటికే బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ కు, జేసీ భవన విశిష్టకు మరియు ట్రైబల్ డిపార్ట్‌మెంట్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.



## ఘనంగా బ్రహ్మ విద్యాశ్రమంలో గీతా జయంతి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో ఆశ్రమ వార్షికోత్సవం సందర్భంగా రెండవ రోజైన సోమవారం5163 వ గీతా జయంతిని ఘనంగా నిర్వహించినట్లు ఆశ్రమ అధ్యక్షురాలు అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పవిత్ర దినము మార్గశిర మాసం శుక్లపక్ష ఏకాదశి నాడు గీతా జయంతి. గీతా జయంతిని భగవద్గీత పుట్టినరోజుగా జరుపుకుంటారు. ఈ ఏకాదశిని మోక్షద ఏకాదశి అంటారు. మహావిష్ణువుకి అత్యంత ప్రీతికరమైన రోజు. శ్రీమహావిష్ణువుని అర్చించిన,పారాయణ చేసిన కృష్ణం వందే జగద్గురు అని పాదాలను ఆశ్రయించిన పాపాల నుంచి,జనన మరణ చక్రము నుండి విముక్తి కలిగించి మోక్షాన్నిస్తుందనీ అరుణ కుమారి పేర్కొన్నారు. తొలుత సాధన మండల భగవద్గీత పారాయణ గీతా కర్పూర యజ్ఞంను భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట యశోదదేవి, దేవసేన ఆండాళ్,సునీత, భార్గవి,హేమలత, రాజరాజేశ్వరి, జ్యోతి,శ్రీహరి, జవ్వాజి హేమ శంకర్రావు,చుండూరు బాబు,పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక గీతా పారాయణం




బాపట్ల, మేజర్‌న్యూస్: హైందవి ఫౌండేషన్ బాపట్ల పట్టణ కన్వీనర్ మామిడి రాజశేఖర్ ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా సూర్య లంక బైపాస్‌లో వున్న కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం బ్రహ్మశ్రీ దూర్భల ప్రభాకర శర్మ (కొవ్వూరు) ప్రధాన వక్తగా పట్టణంలోని 20 పాఠశాలల నుండి 960 మంది విద్యార్థులు పాల్గొని సామూహికంగా యువ గీత శత శ్లోకాలు పారాయణం చేశారు. వారు మాట్లాడుతూ సమస్త మానవ జాతి మనుగడకు దిశా నిర్దేశం చేసేది భగవద్గీత మాత్రమే అని, సమాజంలో ఎలా జీవించాలి, ప్రకృతి తో ఎలా మమేకం అవ్వాలి అనేది గీత చెపుతుందని గీత చదివితే... రాత మారుతుందని ప్రతి ఒక్కరూ గీతాసారం తెలుసుకొని మానవ జీవితం సార్థకం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి స్థైర్యానంద సరస్వతి, వాసు దేవరావు, దశరథమహారాజు , అంబటి మురళి, కళ్లం హారనాథ రెడ్డి, చాపల సుబ్రమణ్యం, అమిరపు నటరాజన్, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, బాబు నాగేంద్ర, సోమయాజులు, మోహన లక్ష్మి కుమారి, శ్రీనివాస్, పందిటి రవి, సుధీర్, మురళి మంచల్ల, మొదలగు వారు పాల్గొన్నారు.

## తప్పులు ఒప్పుకుంటూనే ఒకరిపై ఒకరు నిందలు: అనగాని



రేపల్లె , మేజర్‌న్యూస్: పరకామణి చోరీ కేసులో సీఐడీ విచారణ కొనసాగుతోంది నేటితో గడువు ముగుస్తుండటంతో నిందితులు ఎవరనేది స్పష్టంగా తెలుస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తప్పు చేసిన వారు ఎవరైనా తప్పించుకోలేరు దొంగతనం చేసిన వ్యక్తితో రాజీపడటం చరిత్రలో జరగని వినని అంశం విచారణపై అనుచితంగా మాట్లాడే అర్హత భూమన కరుణాకర్ రెడ్డికి లేదన్నారు. అబద్ధాలు చెప్పి, భక్తుల మనోభావాలను కరుణాకర్ రెడ్డి దెబ్బతీశారని ఆరోపించారు. సూత్రధారి పాత్రధారి ఆయనే కాబట్టి అనుచితంగా మాట్లాడారు కల్తీ నెయ్యి, పరకామణిలో తప్పులు చేశామని ఒప్పుకుంటూనే తాము చేయలేదని ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని మంత్రి అనగాని ఎద్దేవా చేశారు.



## మహేంద్రనాథ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాటి కమలాకర్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తనయుడు చీరాల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్ర నాథ్ పుట్టినరోజు సందర్భంగా బాపట్ల జిల్లా నేటి దినపత్రిక సూర్య స్టాఫ్ రిపోర్టర్ కాటి కమలాకర్ రావు మహేంద్రనాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సెయింట్ మార్క్ లూథరన్ చర్చిలో మద్దులూరి మహేంద్ర నాథ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ప్రాంగణంలో మహేంద్ర నాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నేటి దినపత్రిక సూర్య బాపట్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కాటి కమలాకర్ మహేంద్ర నాథ్ కు పూల బొకేను అందజేసి స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగుపత్తి వెంకట సురేష్ , నర్రా బ్రహ్మయ్య, సాయిల వాసు బాబు, మల్లీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు వరం



రేపల్లె, మేజర్‌న్యూస్: కుటుంబ జీవనానికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం తోడ్పడుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలి పారు సోమ వారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అర్హులందరికీ పింఛన్లు అందిస్తుందని తెలిపారు రాష్ట్రంలో పింఛన్లు పంపిణీ ని ప్రభు త్వం ఒక పండగల నిర్వహిస్తుందని కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి లబ్ధిదారులకు సకా లంలో పింఛన్లు అందిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవ స్థానం పాలక మండల సభ్యులు జీవీ నాగేశ్వ రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, పంతాన్ని సాయికుమార్, పంతగాని ప్రేమలత, శ్రీలక్ష్మి, గుర్రం మురహరీ రావు, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పింఛను పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రతినెల ఒకటో తారీకు న ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా అద్దంకి పట్టణంలోని సంజీవ్ నగర్ లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన పాలక మండల చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సచివాలయ సిబ్బంది శివాజీ, వీఆర్వో విజయ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## విజయ హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు అభినందనీయం

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని బేతనీ కాలనీ లో ఆదివారం విజయ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీలో ప్రజలు మరియు గంగపుత్ర కాలనీవాసులు అక్కడే ఉన్న జగనన్న కాలనీవాసులు సుమారు 300 మంది పైగా ప్రజలు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు . పాల్గొన్న ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ కుమార్. మాట్లాడుతూ వైద్యం పేరుతో పట్టిపీడిస్తున్న రోజుల్లో సంపాదనే ధ్యేయంగా కాకుండా మానవత్వం కోణంలో ఆలోచించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్న రు. ఉచిత వైద్యాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని వారికి మెరుగైన వైద్య అందించాలని ధ్యేయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పాలపర్తి వినోద్ కుమార్, పాలపర్తి అని మేరీ ప్రశాంతి, పాలపర్తి మీనా మరియు కాలనీ పెద్దలు యూత్ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల డిప్యూటీ ఎంపిడివోగా రవికుమార్ బాధ్యతలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండల డిప్యూటీ ఎంపీడీవోగా పి.రవికుమార్ (జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ ఆఫీసర్) సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రవికుమార్ ప్రస్తుతం సంతనూతలపాడు మండలం మైనంపాడు సచివాలయం గ్రేడ్ వన్ సెక్రెటరీగా పనిచేస్తున్నారు. అయితే రవికుమార్ పదోన్నతపై డిప్యూటీ ఎంపీడీవోగా సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. నూతన డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ స్థానిక ఎంపీడీవో డి.సురేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో. శారద, మండల కార్యదర్శిల సంఘం అధ్యక్షులు ఎన్.ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయాలకు ప్రభుత్వం ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలను కేటాయించారు. ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవోఆ పనిచేస్తున్న అరుణ్ కుమారి ఒకరు కాగా నూతనంగా పదోన్నతపై విచ్చేసిన పి.రవికుమార్ డిప్యూటీ ఎంపీడీవో (జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ ఆఫీసర్)గా నియమితులయ్యారు. పదోన్నతపై సంతనూతలపాడు డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న రవికుమార్‌ను పలువురు సచివాలయాల కార్యదర్శులు అభినందించారు.



## శ్రీనివాసరావును అభినందించిన జనసేన నాయకులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన కళ్యాణం శివ శ్రీనివాసరావు ను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ,జనసేన పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మం లు అభినందనలు తెలియజేశారు. సోమవారం శివ శ్రీనివా సరావు కార్యాలయంలో అనూ రాధ తిరుమల..తిరుపతి శ్రీవారి చిత్రపటాన్ని ఆయనకు అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియపరిచారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె కోరారు.

## జిల్లా ఆర్థిక కార్యదర్శిగా పి.వి.నాగరాజు ఎన్నిక



బాపట్ల మేజర్‌న్యూస్: 79వ బాపట్ల జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఎస్.టి.యూ. బాపట్ల జిల్లా ఆర్థిక కార్యదర్శిగా పివి నాగరాజు ఎన్నికైరూ సోమవారం సందర్భంగా, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త బాధ్యతల్లో ఆయన మరింత విజయం సాధించాలని, మరిన్ని పదవులు సాధించాలని ఉపాధ్యాయ వర్గం ఆకాంక్షించింది.

# ప్రజలు ఐక్యమైతేనే దూబగుంటలో త్రిపుల్ ఐటీ

**సిపిఎం ఆధ్వర్యంలో పామూరు నుంచే పాదయాత్ర**




పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దూబగుంటలో త్రిబుల్ ఐటీ కళాశాల నిర్మాణం, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కోసం ప్రజలు ఐక్యమై పోరాటం కొనసాగిస్తేనే లక్ష్యం సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్. మాబు అన్నారు. సోమవారం సిపిఎం పట్టణంలోని సుందరయ్య భవన్ సెంటర్ వద్ద పాదయాత్రకు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దూబగుంట వద్ద త్రిబుల్ ఐటీ నిర్మాణం కొరకు పైలాన్ ఆవి ష్కరించిన ప్రాంతం వద్దకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం వెనుకబాటుని తొలగించాలంటే దూబగుంటలోనే త్రిబుల్ ఐటీ రావాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూఎన్నికలకు ముందు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి త్రిబుల్ ఐటీ కోసం సెల్ఫీ ఛాలెంజ్ ఇచ్చారని ఇప్పుడు ఆడిమాండ్ ను నిలబెట్టుకోవాలి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు లేక విద్యార్థులు వలస వెళ్తున్న పరిస్థితి మారాలంటే త్రిబుల్ ఐటీ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ భాష, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు, ఊసా రాజ్యలక్ష్మి, సయ్యద్ షమీం, వైవి నారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, కె శంకర్, షేక్ అల్లాబక్ష్, షేక్ ఖాసిం సాహెబ్, ఎం ప్రసాద్, వై జయరావు, వై సామెల్, సిహెచ్ కొండయ్య, భత్తుల నాగేశ్వరరావు, రమీజా, కె.ధనలక్ష్మి, షేక్ మస్తానమ్మ, నారాయణమ్మ, పి శ్రీనివాసులు, ఎం శ్రీనివాసులు, ఎం రత్నారెడ్డి, పేతురు, బాబు పీరా, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.



## యనమదలలో సైడు కాలువలు, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన

యద్దనపూడి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే ఎనమదల గ్రామంలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద ఎస్సీ కాలనీలో సిమెంట్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో సైడ్ కాలవలు, కల్వర్టు నిర్మాణం కొరకు సోమవారం రూ.2లక్షల వ్యయంతో అధికారులు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జాగర్లమూడి సాంబయ్య, ఎంపిడివో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఏ.రాణి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రతినిధి, గ్రామ ప్రజాప్రతినిధులు సింగ్ చంద్రశేఖర్, దొడ్డ అప్పారావు, గ్రామ పెద్దలు పల్లెపోగు సాల్మన్, గరికిపూడి చిన్నభూషణం, గరికిపూడి నాగ భూషణం, కే.వెంకట్రావు, పి.కృపారావు, ఇతరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలో శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలపాలిటీ ఒక వరమని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పేషెంట్లకు ఇదిచాలాస్వాంతన కలిగిస్తుందని తెలియజేశారు. తుంబేటి పెద్ద కాశయ్య (తర్లుపాడు) రూ.32,100లు, మేకల వెంకట లక్ష్మమ్మ (కలుజువ్వలపాడు) రూ.80,185 లు, దేశబోయిన రంగ ప్రసాద్ (మంగళకుంట) రూ.92,495లు, బత్తుల అభినవ్ (తుమ్మలచెరువు) రూ.40,295లు చెక్కులను పంపిణీ చేశారు.

## తూర్పుకోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ గురవయ్య మృతి

**- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర, దారపనేని -**



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మనం గురవయ్య మృతి పట్ల ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సంతాపం వ్యక్తం చేశారు. తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి సేవలందిస్తూ ప్రజాహితం కోసం జీవితాన్ని అంకితం చేసిన మానం గురవయ్య (70) ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అమలుకు న్నాయి. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ మాట్లాడుతూ మానం గురవయ్య మా కుటుంబా నికి 50 ఏళ్లకు పైగా అండగా నిలిచిన వ్యక్తి అని ఆయన లేని లోటు ఎప్పటికీ నిండదు దారపనేని భావోద్వేగానికి లోనయ్యారు. నాతండ్రి, నా తల్లి, తాను సర్పంచ్ పదవుల్లో గెలవడానికి గురవయ్య చేసిన సేవ మరపురానిది అన్నారు. ఆయన రుణం మేము ఎప్ప టికీ తీర్చుకోలేము అన్నారు. సింగిల్ విండో మాజీ అధ్య క్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ బొట్ల నాగార్జున, మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, డబ్బుకొట్టు ఆది లక్ష్మమ్మ,మాజీ సర్పంచులు దారపనేని భూమమ్మ, జనార్దన్‌రావు, నక్కలగండి నీడి సంఘం మాజీ చైర్మన్ అద్దంకి మాల్యాద్రి, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి బాలనాగయ్య, టిడిపి సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, తాళ్లూరి రామయ్య, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్, బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, మక్కా నాగరాజు, మానం వెంగళరావు, మానం కొండలరావు, చెనికల వెంగళరావు తదితరులు సంతపం తెలిపారు.

## తొలిరోజే 92.25 శాతం పెన్షన్లు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని 17సచివాలయ పరిధిలో 6016 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజే 5550 మందికి పెన్షన్లు పంపిణీ చేసి 92.25 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు. 17 సచివాలయాల పరిధిలో 466మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. బండ్లమూడి సచివాలయ పరిధిలో 11మందికి, బూదవాడ లో 27మందికి, చంద్రపాడులో 62మందికి, చినరావి పాడులో 27 మందికి, దేవరపాలెంలో 23మందికి, గాడిపర్తివారి పాలెంలో 10మందికి, గోనుగుంటలో 43మందికి, ఇలపావులూరులో 29 మందికి, కె.విపాలెంలో 27 మందికి, మంచికలపాడులో 10 మందికి, నిప్పట్లపాడులో 21 మందికి, పి నాయుడుపాలెంలో 26 మందికి, పల్లామల్లిలో 55 మందికి, పులికొండలో 22మందికి, ఆర్.ఎల్.పురంలో 21 మందికి, రామచంద్రాపురం లో 38 మందికి, తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలో 14 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలియజేశారు.

## అన్నదానం మహాదానం



కనిగిరి, మేజర్‌న్యూస్: అన్నదానం మహాదాన మని వాసవి వృద్ధాశ్రమం నిర్వాహకులు అన్నారు. కనిగిరి పట్టణంలోని వాసవి వృద్ధాశ్రమంలో సీఎస్‌పురం మండలం చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన మాజీ విఆర్వో దివగంత వాడా వెంకటేశ్వరెడ్డి 29వ వర్ధంతి సంధర్భంగా ఆయన కుమారుడు కనిగిరి ఫుడ్ ఇన్సెపెక్టర్ వాడా మనోహరరెడ్డి, వాడా అశోక్ రెడ్డి, కుమార్తె సరళా రెడ్డిలు సోమవారం అన్నదానం చేశారు. వాడా వెంకటేశ్వరరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని వృద్దులు ఆశీర్వదించారు.

## ఎయిడ్స్ రహిత సమాజం మన బాధ్యత




కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవమును పురస్కరించుకొని సోమవారం కనిగిరి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఐసిటిసి, న్యాయ సేవా ధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కనిగిరి డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలని అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపట్ల చులకన ఉండరాదని తెలిపారు. కనిగిరి కమ్యూనిటీ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉచిత మరియు గోప్యమైన హెచ్ఐవి సలహా మరియు పరీక్ష కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. కార్యక్రమం లో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రియర్శా నందా, డాక్టర్ వెంకట ఫణి కుమార్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, టిబి యూనిట్ సూపర్ వైజర్ వై.బాబురావు, మలేరియా అధికారి రామాంజనేయులు,లెప్రసీ పారా మెడికల్ ఆఫీసర్ ప్రసాద్‌రెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 4న ఘంటసాల జయంతికి ఏర్పాట్లు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: నిత్యము పూలదండలతో గానగంధర్వులు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాలకు నివాళులర్పిస్తూ కళామతల్లికి డాక్టర్ మద్దాళి మాధవరావు సేవలు అందిస్తున్నారు. చీమకుర్తి పట్టణానికి చెందిన ఎస్పీ బాలు కళా సేవ నేషనల్ ఆర్ట్స్ అకాడమీ, శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవాసంస్థ, శ్రీ అభయసేవ ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాప అధ్యక్షులు. డాక్టర్ మద్దాళి మాధవరావు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద 2015లో గాన గంధర్వుడు ఘంటసాల విగ్రహంఏర్పాటు, 2025లో దాతల సహకారంతో ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నెల 4వ తేది ఘంటసాల జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు, విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహిస్తూ ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందిస్తున్నట్లు డాక్టర్ మద్దాలి మాధవరావు తెలిపారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కొండేపి,మేజర్‌న్యూస్: మంగళవారం ఉదయం పది గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండలంలోని కె.ఉప్పలపాడు విద్యుత్ సబ్స్టేషన్‌లో క్రొత్తగా విసిబిలు ఏర్పాటు చేస్తున్నందున ఆ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు అయినటువంటి కె.ఉప్ప లపాడు, చిన్నవేంకన్నపాలెం, వెన్నూరు చోడవరం ముప్పవరం గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపి వేయబడం జరుగుతుందని ఏఈ తెలియజేశారు.

## ఎయిడ్స్‌పై అవగాహన




ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి. ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్. ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ మహమ్మారి గురించి సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రసా యన శాస్త్రం అధ్యాపకుడు కిషోర్ విద్యార్థులను ఉద్దేశించి మా ట్లాడుతూ లైంగిక, సాంక్రమిక వ్యాధులపై అవగాహన కలిగి ఉండి వాటికి లోనుకాకుండా దూరంగా ఉండాలని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.సుధాకర బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలాడుతూ యోగ సాధన చేస్తూ శారిరక, మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీనివాసాచార్యులకు ఘన సన్మానం



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళా శాల నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించినటు వంటి డాక్టర్ ఎన్.శ్రీనివాస చార్యులుని శాలువా పూల మాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన విద్య: మంత్రి గొట్టిపాటి






అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 162 మంది విద్యార్థులకు సోమవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సైకిళ్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులకు సైకిళ్లను అందించడంలో ఆర్థిక సహాయం చేసిన నెట్ క్యాప్, అసిస్టెంట్ సంస్థలను ఈ సందర్భంగా మంత్రి అభినంది ంచారు. అసిస్ట్ సేవా సంస్థ అద్దంకి నియోజకవర్గం వ్యాప్తం గా సైకిళ్ల పంపిణీకి ముందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. సైకిళ్ల పంపిణీ సందర్భంగా విద్యార్థులతో మంత్రి గొట్టిపాటి ముచ్చటించారు. ప్రైవేటు విద్యకు ధీటుగా, డిఎస్సీ ద్వారా 16,300 మంది వెల్ క్వాలిఫైడ్ ఉపాధ్యా యులను భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశా మని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరూ కష్ట పడి చదవాలన్నారు. ఉద్యోగాల కోసం పోటీతత్వం పెరిగిందని మంత్రి గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యా ర్థులు అందరూ 500 పైగా మార్కులు తెచ్చు కునేలా ఉపా ధ్యా యులు ప్రోత్సహించాల న్నారు. విద్యా ర్థులు సక్రమంగా పాఠశా లలకు రావడం కోసమే, అద్దంకి నియోజ కవర్గ పరిధిలో ఇప్పటి వరకు 5,300 మందికి పైగా ఉచితంగా సైకిళ్లను అందిం చామని మంత్రి తెలిపారు.

**మరింత నాణ్యంగా మధ్యాహ్న భోజనం...**

విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని మరింత నాణ్యంగా అందిస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి తనిఖీ చేశారు. ఆహార నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం మరింత నాణ్యంగా ఉండాలని మధ్యాహ్న భోజన పథక నిర్వ హకు లకు స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును కూటమి ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుం దన్నారు. భోజన నాణ్యతను విద్యార్థుల తల్లిదండ్రులూ పరిశీలించాలన్నారు.



## చేనేత చేతివృత్తిదారులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్ : చేనేత చేతి వృత్తిదారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సోమవారం వేటపాలెం మండలంలోని రామన్నపేటలో చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథ కాలు అమలు చేస్తోందని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సంక్షేమంతోపాటు ప్రజలకు, సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. కంభం మండలం, లింగోజీపల్లె గ్రామంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఇంటింటికీ తిరిగి, లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించారు. పేదలకు సేవా చేయటమే తమ లక్ష్యమని, ఇది పేదల ప్రభుత్వమని, పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.

# ఘనంగా మద్దులూరి మహేంద్రనాథ్ జన్మదిన వేడుకలు





చీరాల, మేజర్‌న్యూస్: రానున్న మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికలలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సత్తా చాటి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జెండాను రెపరెపలాడించాలని చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్రనాథ్ పిలుపునిచ్చారు. సోమవారం, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తనయుడు, నియోజకవర్గ టీడీపీ అధికారప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్రనాథ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, కార్లతో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ డిమార్ట్,నల్లగాంధీ బొమ్మ సెంటర్ మీదుగా, ముంతవారి సెంటర్, మున్సిపల్ ఆఫీస్, బస్టాండ్ వద్ద టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుంది. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సాగిన ర్యాలీలో దారి పొడవునా అభిమానులు మహేంద్రనాథ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ 'జై జై' అంటూ నినాదాలు చేశారు. స్థానిక గడియారస్తంభం సెంటర్లో అభిమానులు గజమాలతో మహేంద్రనాథ్ను ఘనంగా సత్కరించారు. అనంతరం, అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో మహేంద్రనాథ్ పుట్టినరోజు కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలు, చర్చిలు, మసీదులలో మహేంద్రనాథ్ ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై అభిమానంతో ఘనంగా పుట్టినరోజు సంబరాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మళ్ళీ మళ్ళీ జరిగే ఎన్నికల్లో చీరాలలో టీడీపీ జెండాను ఎగరవేసేందుకు ప్రతి ఒక్క కూటమి నాయకులు, కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు గ్రామంలోని మసీదు ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ఎమ్మెల్యే నాగేశ్వరరావు సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి యోగక్షేమాలు విచారిస్తూ, పింఛన్లు అందజేశారు. ప్రతి నెల1వ తేదీన పింఛన్ అందటానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చలవేనని, కుటుంబ పెద్దబిడ్డ లాగా తమ బాగోగులు చూసుకుం టున్నారని పలువురు వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. పండుటాకుల కడుపు నింపు తున్న ఈ కూటమి ప్రభుత్వం, మంచి పనులు చేస్తున్న ఎమ్మెల్యే చల్లగా ఉండాలని నిండు మనసుతో ఆశీర్వ దించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బం దుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు విషయంలో చంద్రబాబు నాయుడు ఎక్కడా రాజీ పడటం లేదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ టి.శ్రీనివాసులు, మండల పార్టీ అధ్య క్షుడు రాచగర్ల సుబ్బారావు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఇంధనం గ్రామాల నుంచే: ఎమ్మెల్యే ఉగ్ర



పీసీపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి అజెం డాలో ముందంజలో ఉన్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పచ్చశక్తి రంగంలో కీలక అడుగు వేస్తూ పీసీపల్లి మండలంలోని దివాకరపల్లిలో ఏర్పాటు అవుతున్న రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ సిబిసి ప్రాజెక్టును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశి వరావు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ప్లాంట్‌లోని యాంత్రిక విభాగాలు, వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు, శక్తి ఉత్పత్తి విధానాన్ని సూక్ష్మంగా పరిశీలించారు. సంబంధిత అధికారులు, టెక్నికల్ టీమ్‌తో ముఖాముఖి చర్చలు జరిపారు. వ్యవసాయ వ్యర్థాలు, పశువుల మిగులు ఇవన్నీ రైతులకి స్థిర ఆదా య వనరులుగా మారాలి. పచ్చశక్తి అంటే పర్యావరణ రక్షణ మాత్రమే కాదు గ్రామాలకు అభివృద్ధి హామీ అని వారు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు ప్రత్యక్ష లాభాలు, గ్రామీణ యూత్‌కు ఉద్యోగాలు, మండలానికి పెట్టుబడులు ప్రవేశిస్తాయన్నారు.

## వరి దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల మేజర్‌న్యూస్: దిత్వా తుఫాను కారణంగా జిల్లాలో అధిక వర్షపాతం నమో దయ్యే సూచనలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దిత్వా తుఫాను కారణంగా ఎక్కడ కూడా పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా తీసుకున్న జాగ్రత్తలను దృష్టిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అన్నారు. మొంథా తుఫాను కార ణంగా తీసుకున్న జాగ్రత్తలపై వ్యక్తిగతంగా చాలా వివ రంగా పనిచేయడమైనదని ఆయన తెలిపారు. ఇప్పుడు ఆ రకంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దర్శిని ప్రకాశం జిల్లాలో కొనసాగించడం అభివృద్ధికి మైలురాయి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల సౌలభ్యం దృష్టిలో ఉంచుకొని ప్రకాశం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కొనసాగించడం ఎంతో మంచి నిర్ణయమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. నియోజకవర్గంలోని టిడిపి నేతలతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ రాజాబాబుని మర్యాద పూర్వకంగా కలుసుకొని ప్రత్యేకంగా ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి పాలన సౌలభ్యం కోసం ప్రకాశం జిల్లాలో దర్శి కొనసాగించడం దర్శి అభివృద్ధిలో ఒక మైలురాయిగా డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా కలెక్టర్‌కి వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, రాష్ట్ర కళాపరిషత్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, టిడిపి నాయకులు ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహన కార్యదర్శి మనం రమేష్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, తెలుగు యువత కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.






# మాగుంట సుబ్బరామన్న సేవలు చిరస్మరణీయం

ప్రకాశం అభివృద్ధిలో మాగుంట కుటుంబం చెరగని ముద్ర

ఒంగోలులో స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 30వ వర్ధంతి

పివీఆర్ బాలుర మైదానంలో వర్ధంతి సభ, భారీ అన్నదానం

నివాళులర్పించిన మంత్రులు స్వామి, గొట్టిపాటి, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, నేతలు, అభిమానులు

ప్రజాప్రతినిధులంతా కలిసి భోజనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి రాజకీయ జీవితం ఆదర్శనీయం, ప్రకాశం అభివృద్ధిలో మాగుంట కుటుంబం చెరగని ముద్ర వేశారని మంత్రులు డా. డోలశ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, తనయుడు, యువనేత మాగుంట రాఘవరెడ్డి, మాగుంట నిఖిల్‌రెడ్డిల ఆధ్వర్యంలో సుబ్బరామన్న 30వ వర్ధంతి కార్యక్రమాలు సోమవారం ఒంగోలులో అట్టహాసంగా జరిగాయి. నగరంలోని పివీఆర్ మైదానంలో వర్ధంతి సభ, భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రులతో పాటు జిల్లా శాసన సభ్యులు, టిడిపి ఇన్‌చార్జ్‌లు, కూటమి ముఖ్య నేతలు, పారిశ్రామిక వేత్తలు విచ్చేసి సుబ్బరామన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులంతా కలిసి భోజనం చేశారు. ముందుగా అద్దంకి బస్టాండ్‌లో సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి మంత్రి డా. స్వామి నివాళులర్పించారు. అనంతరం పివీఆర్ మైదానం లో జరిగిన వర్ధంతి సభలో మాగుంట సుబ్బరామరెడ్డితో ఉన్న వారి అనుబంధాన్ని నెమరవేసుకున్నారు. సుబ్బ రామిరెడ్డి ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని, ఆయన తన చివరి శ్వాస వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజహితం కోసం పాటుపడ్డారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజబాబు,



ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్‌బాబు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, ఆంధ్ర ప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్ర రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, కూటమి ముఖ్య నేతలు, పారిశ్రామికవేత్తలు, కార్యకర్తలు, మాగుంట అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.




## మహోన్నత వ్యక్తి మాగుంట సుబ్బరామరెడ్డి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా ప్రకాశం జిల్లాలో యెనలేని సేవలు చేసిన మహోన్నత వ్యక్తి మాగుంట సుబ్బరామరెడ్డి అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మాజీ ఎంపీ దివంగత మాగుంట సుబ్బరామరెడ్డి 30 వ వర్ధంతి సంధర్భంగా కొత్తూరు వద్ద గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి టీడీపి శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లోరిన్ నీటితో అల్లాడుతున్న కనిగిరి ప్రజలకు సాగర్ నీరు పైపు లైన్లు ద్వారా సరఫరా చేయించిన మహాను భావుడన్నారు. ఇంటర్ విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్తున్న నేపథ్యంలో తన సొంత నిధులతో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేసారని తెలిపారు. కేంద్రం నుండి నిధులు మంజూరు చేయించి కనిగిరి ప్రాంతంలో సిమెంట్ రోడ్లు నిర్మించి కొత్త ఒరవడి సృష్టించారని అన్నారు



.కనిగిరి ప్రాంతంలో అభివృద్ధి తోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు, నాయకులు రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు కె.సత్యాలు, వివిఆర్ మనోహరరావు, షేక్ అహ్మద్, రోషన్ సంధాని, గుడిపాటి ఖాదర్, ఎమ్ చెంచిరెడ్డి, కొలిపర్తి మారుతీ కుమార్, కోటా సురేష్, ఎమ్.బాలిరెడ్డి, వై.శ్రీనివాసులు రెడ్డి, బుల్లా బాలబాబు, కరణం అరుణ, వాజిదా, తులసి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక లోటులోనూ ఆగని సంక్షేమం

### ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపాటివారి పాలెంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. డా.లక్ష్మీతో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, తాసిల్దార్ వెంకటరమణారావు, ఎంపీడీఓ అజిత రెవిన్యూ, హౌసింగ్, సచివాలయం సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ నిరుపేదలకు బాసటగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ మన కూటమి ప్రభుత్వం దేశంలోనే అత్యధికంగా అందిస్తున్న ఘనత ఉందన్నారు. దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి టౌన్‌పార్టీ అధ్యక్షులు చిన్నా ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శులు మానం రమేష్ బాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, కొర్రపాటి వారి పాలెం గ్రామ సర్పంచ్ కొర్రపాటి శ్రీదేవి-రామయ్య, సాగర్ సొసైటీ చైర్మన్, వల్లభనేని సుబ్బయ్య, కైపు రామకోటిరెడ్డి, సమర, విద్యా సాగర్, కళ్యాణ్, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జలు, కూటమి శ్రేణులు ఉన్నారు.

## దిత్వా సైక్లోన్‌పై ప్రత్యేక అధికారి సమీక్ష



కొమరోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ద్విత్వా సైక్లోన్‌పై కొమరోలు మండల సైక్లోన్ ప్రత్యేక అధికారి ఆర్ఐఓ కే.ఆంజనేయులు, స్థానిక ఎంపీడీవో ఎస్.సత్యం ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులతో సమీక్షను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైక్లోన్ ప్రభావంగా వర్షాలు ఒకవేళ ఎడతెరిపి లేకుండా పిలిస్తే ప్రభావిత ప్రాంతాల్లో ఆయా గ్రామపంచాయతీలోని అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ఎప్పటికప్పుడు పైఅధికారులకు సమాచారం ఇస్తూ, వాగులు వంకలు ఉండే రోడ్ల వద్ద తగు సూచిక బోర్డులను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. సైక్లోన్ ప్రభావంతో వాతావరణ పరిస్థితులు సాయంత్రం వరకు నెమ్మదిగానే ఉన్నప్పటికీ, రాత్రి పరిస్థితులు మారి ఏదైనా వర్షం తీవ్ర రూపం దాలిస్తే, అందుకు తగినట్టుగా జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, పిఆర్ ఏఈ ఈరయ్య, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి జోనల్ ఇన్‌ఛార్జి ఆత్మీయ సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జోనల్ ఇంచార్జి ప్రకాశం జిల్లా పర్యటనకు ఆత్మీయ సమావేశం ఒంగోలు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్‌శంకర్‌తో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాధర్ వలి షఫీకి తిరుపాలు రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివా రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు శిరసన గండ్ల శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో టిడిపి నాయకులు

పంగులూరు,మేజర్‌న్యూస్: వృద్ధులు వికలాంగులకు అండగా ఉండడం కోసం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారద్యంలో అత్యధికంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ అన్నారు. మండల కేంద్రము పంగులూరులోని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. మండల నాయకులు రావూరి రమేష్, మహిళా పోలీస్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com





## హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదానం ప్రారంభం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో టీ.ఎల్.ప్రసన్న దేవి సోమవారం ప్రారంభించారు. ఆలయ పూజారి పి.మల్లికార్జున శర్మ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బొగ్గరపు మణికంఠ చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి డిసెంబర్ 1 నుండి జనవరి 11వ తేదీ వరకు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. మాలాధారణ వేసే ప్రతి ఒక్క భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనవచ్చని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొగ్గవరపు మణికంఠ చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు గాదె బ్రహ్మానందరెడ్డి, బొగ్గవరపు రమేష్, బండారు సుబ్బనారాయణ, ప్రచార కార్యదర్శి రావి క్రింది రామారావు, అల్లు వెంకటరమణారెడ్డి, గురు స్వామి పొట్టి సాంబశివరావు, గురిజేపల్లి శ్రీనివాస చారి, పరుచూరి హరిబాబు, బొగ్గవరపు మనీశ్వర్, బీదర రామకృష్ణ శర్మ, లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సోమవారం ఉత్సవంలా సాగింది. ఉదయం ముందుగానే సచివాలయ బృందాలు గ్రామాల వారీగా సిద్ధమవ్వగా వారితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా భాగమయ్యి లబ్ధిదారుల ఇళ్ల ఎదుటకే వెళ్లి డబ్బును చేతికి అందజేశారు. వృద్ధాప్య, వికలాంగు, ఒంటరి మహిళలు కూర్చొని ఎదురుచూడాల్సిన రోజులు ఇక రావని ఇంటి వద్దకు అందించడమే టిడిపి కూటమి లక్ష్యం అన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, గుంటుపల్లి శ్రీనివాసులు, ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు, మార్నేని రామకృష్ణ, పందిటి హరీష్, షేక్ గౌస్ బాషా, కల్లూరి తిరుపతయ్య, బద్దిపూడి మార్కు, దయిండే శివశంకర్ గ్రామాల్లో పాల్గొని అధికారులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిని కలిసిన కదిరి పార్ధసారధి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గుంటూరులోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మిదేవిని మండలం లోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం గుంటూరులో ప్రైవేటు వ్యవసాయ కళాశాలల ప్రతినిధులతో కలిసి వ్యవసాయ కళాశాలల అభివృద్ధికి తగిన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాలల సెక్రటరీ, కరస్పాండెంట్లు కదిరి పార్ధసారధి, మాజీమంత్రి పల్లెరఘునాథరెడ్డి, జానకి రాంరెడ్డి, చంద్రమౌళి, మూర్తి తదితరులు ఉన్నారు.

# ప్రజాహితం కోసం వెలిగిన జ్యోతి మాగుంట

### సుబ్బరామరెడ్డి వర్ధంతి సభలో టిడిపి నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: జీవితాంతం ప్రజాహితం కోసం వెలిగిన జ్యోతి స్వర్గీయ ఒంగోలు మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి అని టిడిపి నేతలు అన్నారు. సోమవారం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైరీ ఆవరణంలో దివంగత నేత మాజీ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ప్రతి ఇంటి సమస్యను తనదిగా భావించి పరిష్కారాలకు కృషి చేసిన మహానేత మాగుంట సుబ్బరామిరెడ్డి అన్నారు. పదవి కోసం కాదు ప్రజల కోసం బ్రతికి ప్రజల కోసం శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పందిటి హరీష్, దొడ్డ సురేశ్ రెడ్డి, కొండిశెట్టి రమణయ్య, యిర్రి కోటిరెడ్డి, దేవరపు మాలద్రి, బత్తుల సత్యం, మన్నం రమణయ్య, షేక్ సం షేక్ షంసూర్, తడికమల్ల సుబ్బారావు, పులి నాయబా, హాజరత్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





కనిగిరి, మేజర్‌న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 7వవార్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం చంద్రబాబు పెన్షన్లను భారీగా పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం 7 వార్డులో చాయ్ 3 కార్యక్రమం నిర్వహించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వార్డుల్లో సమస్యల పరిష్కారానికి చాయ్ 3 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి తమ్మనేని వెంకట రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు, సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు కె.సత్యాలు, వివిఆర్ మనోహరరావు, గుడిపాటి ఖాదర్, కె.మారుతి కుమార్, కె.సురేష్, అహ్మద్, షరీఫ్, సద్గురు మూర్తి, బుల్లా బాలబాబు, కరణం అరుణ, వాజిదా, తులసి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వెలుగు ఎన్టీఆర్ పింఛన్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమ్మల ఉమ్మనపల్లి పంచాయతీలోని కొత్తూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ముప్వా రంగసాయి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం సూపర్ సిక్స్ పథకాలు తీసుకొచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కుటుంబ సాధికారత రథసారథులను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామాల్లో ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి వారి సమస్యలను తీర్చేందుకు కెఎస్ఎస్ సభ్యులు కృషి చేయాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు వీరిదిగా పాల్గొని పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రామాల్లో వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ పార్టీకి కట్టుబడి పని చేయాలని తెలియజేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేసే పార్టీ గెలుపునకు కృషి చేయాలని కష్టపడిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్నాటి ప్రభుదాస్ బలరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం: దామచర్ల సత్య



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్ర మానిటింగ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని వావిలేడుపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు దామచర్ల సత్య ఈ ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో ఎన్నికల సమయాలు ఇచ్చిన వాగ్దానాలు కూటమి ప్రభుత్వం లక్ష్యమని మరోసారి గుర్తు చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, మండల టిడిపి సీనియర్ నాయకుడు పి.పెదబాబు, టిడిపి నాయకులు మాల్యాద్రి, వెంకట సొసైటీ ప్రెసిడెంట్ నల్లమోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వినియోగదారులకు అందుబాటులో ఉండి పని చేయండి

### దర్శి విద్యుత్ ఈఈ శ్రీనివాసరావు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: విద్యుత్ వినియోగదారులుకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించాలని దరిశి విద్యుత్తు ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ పి.శ్రీనివాసరావు కోరారు. సోమవారం మండల విద్యుత్ అధికారులు, సిబ్బంది తో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ మీద కొనకనమిట్ల సెక్షన్ ఆఫీస్‌లో సమావేశం జరిగింది.పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ (సానుకూల ప్రజాభిప్రాయం)లో ఇంప్రూవ్ చేసుకోవలన్నారు. తగు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యుత్ సిబ్బంది వినియోగ దారులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ వారి యొక్క మన్ననలు పొందాలని మరియు వినియోగదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని వారితో ఫోన్లో ఎప్పుడూ అందుబాటులో ఉండాలని వారికి ఏ సమస్య ఉన్నా త్వరితగతిన హాజరై సమస్యను తీర్చాలని విద్యుత్ ఈ ఈ శ్రీనివాసరావు వివరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతుల ధాన్యం కొనుగోలులో అధికారులు పరదర్శంగా ఉండాలని కోత కోసిన వెంటనే అవి కల్లాలలో నిల్వ ఉంచకుండా అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేసి భద్రపరిచే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిజాంపట్నం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు గోడౌను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను సందర్భంగా రైతులు తమ పొలాలలో ఉన్న ధాన్యం తడవకుండా ప్రభుత్వం గోను సంచులు, పట్టాలు ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ మద్దతు ధరకే అమ్ముకుని లాభ సాటి పద్ధతులు





పాటించాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాలు, గోను సంచులు పంపిణీ చేశారు. ఆయన వెంట రేపల్లే ఆర్డీవో రామలక్ష్మి, తాసిల్దార్ ఎం. శ్రీనివాస రావు, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్వామి, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ .విజయ రాజు, వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు ఎం. నరేష్ యాదవ్, కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, అధికారులు ,రైతులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదలకు వరం

హనుమంతునిపాడు మేజర్ న్యూస్ మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్న కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పేద వృద్ధులకు వరం లాంటిదని ఎస్సీ ఎస్టీ బీసీల వృద్ధులకు ఉపాధి కల్పించిందని అన్నారు కనిగిరి నియోజకవర్గం లో మన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు అర్హులైన ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకట్ రెడ్డి మండల కార్యదర్శి మాలపాటి తిరుపతి రెడ్డి మండల ఐటీడీపి అధ్యక్షులు యేండ్లూరి అశోక్ మరియు పెన్షన్ దారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పింఛను పంపిణీ చేసిన జడ్పిటిసి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలోనే ఇంటి వద్దకే పెన్షన్ కార్యక్రమం చేపట్టడంలో ప్రభుత్వం ముందు చూపుతో పనిచేస్తుందని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ ఆదేశాలతో పింఛన్ పంపిణీలో అధికారులే కాక రాజకీయ నాయకులు కూడా భాగస్వాములై లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న జరుగుతుందన్నారు. నగదు తీసుకున్న ప్రతి పింఛన్ దారుని మొహంలో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, నాయకులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## సాగర్‌కు ఘన సత్కారం

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్ : సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, బాపట్ల జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూలన మరియు బాధితులకు మెరుగైన వైద్య సేవలు, పోషకాహారం అందించడంలో విశేష కృషి చేసిన మేదరమెట్ల హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి. సాగర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. ఆగస్టు 12 నుండి నవంబర్ 30 వరకు జరిగిన 'ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ అవగాహన కార్యక్రమాలను' జిల్లాలో క్షేత్రస్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆయనను అభినందించారు. ఈ 100 రోజుల కాలంలో, బి.వి. సాగర్ నాయకత్వంలో సుమారు 150 కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా సుమారు 25,000 మందికి పైగా విద్యార్థులు, ప్రభుత్వ సంస్థ ప్రతినిధులు,




రెవెన్యూ, పోలీసు సిబ్బంది మరియు అన్ని వర్గాల ప్రజలకు ఇంటింటికి కరపత్రాలు, సమావేశాల ద్వారా హెచ్ఐవి/ఎయిడ్స్‌పై సమగ్ర అవగాహన కల్పించారు. బాపట్లలో జరిగిన కార్యక్రమంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. విజయమ్మ, బాపట్ల జిల్లా లెప్రసీ, టి.బి. మరియు ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ వి. సోమల నాయక్ చేతుల మీదుగా 'ఉత్తమ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి. సాగర్‌కు ప్రశంసా పత్రం మరియు మెమొంటోను అందజేసి సత్కరించారు.



## ప్రజలకు సేవ నా ధర్మం: డిప్యూటీ ఎంపిడివో

పామూరు, మేజర్‌న్యూస్ : పామూరు మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా హజరత్ అలీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్యకు జాయినింగ్ రిపోర్టును అందజేశారు. ఈ సందర్భంగా హజరత్ అలీ మాట్లాడుతూ తన అనుభవాన్ని సమాజం కోసం వినియోగిస్తానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఒక్క అర్హుడికి కూడా దూరం కాకుండా కనిపెడతానన్నారు. మండల వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పనితీరు మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తానని గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రజలకు ఇంకా దగ్గర చేసే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడు రమణారెడ్డి, మేజర్ పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, గుంటుపల్లి నాగభూషణం తో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## దేవకిని సన్మానించిన అఖిలభారత వాసవి పెనుగొండ ట్రస్ట్

కనిగిరి, మేజర్‌న్యూస్: అఖిలభారత శ్రీ వాసవి పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగుళూరు రాజ్ భవన్ రోడ్డులో గల కాపిటల్ హోటల్ నందు ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ దేవకి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. అఖిలభారత శ్రీ వాసవి పెనుగొండ ట్రస్ట్ కార్యవర్గ సమావేశం ట్రస్ట్ అధ్యక్షులు డా.పిఎం గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేవకి వెంకటేశ్వర్లు, కర్ణాటక ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఆర్ పి రవిశంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌గా నియమితులైన సందర్భంగా దేవకిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటే



శ్వర్లు మాట్లాడుతూ తనకి శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్గా అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.సతీష్, ప్రధాన కార్యదర్శి కెఆర్ కృష్ణ, కార్యదర్శి కెవిఎస్ రాజా, కోశాధికారి ఎన్ఎస్ శ్రీనివాసమూర్తి, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మద్దలకట్ట గ్రామంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ టిడిపి, బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొచ్చు కోటిరెడ్డి స్వామి అందచేశారు. ఈ సందర్భంగా బొచ్చు కోటి రెడ్డి స్వామి మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు. రూ.4వేలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు. గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా యార్లగడ్డ చింతయ్య నియామకం



నగరం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా మండల పరిధిలోని కారంకివారిపాలెం గ్రామానికి చెందిన యార్లగడ్డ చింతయ్య ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కొండముది బంగారుబాబు ప్రకటించారు. ఈ సందర్భంగా చింతయ్య మాట్లాడుతూ బీజేపీని జిల్లాలో బలోపేతం చేసి, రైతు సమస్యలపై రైతు పక్షాన నిలబడి పోరాడి పరిష్కరిస్తానన్నారు. వీరి నియామకం పట్ల స్థానిక మండల అధ్యక్షుడు జుజ్జువరపు సురేష్, మండల ప్రధాన కార్యదర్శి యల్లాప్రగడ సీతాపతి. మండల మాజీ అధ్యక్షుడు అంకెం శివనాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కోటపాటి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు కొలగాని సునీతలు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మండల టిడిపి అధ్యక్షులు మాజీ సొసైటీ చైర్మన్ మట్టా సుబ్బారెడ్డి అన్నారు. మండలం లోని మారెళ్ళ గ్రామంలో దర్శి నియోజకవర్గంలో ప్రకాశం జిల్లాలోనే కొనసాగించినందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ప్రకాశం జిల్లాలోనే కొనసాగించినందుకు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దర్శి టిడిపి ఇంచార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం



లో మట్ట సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు గాలం శ్రీనివాసరావు, బుర్రి అంజయ్య, సొసైటీ ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ గ్రామ కార్యదర్శి గార్లపాటి కృష్ణ, చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్ టి.లక్ష్మి నారాయణ బాబు, టీడీపీ రజక సాధికార కమిటీ దర్శి నియోజవర్గ కన్వీనర్ పురిమెట్ల యల్లయ్య ఒంటిపులి శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

వేటపాలెం, మేజర్ న్యూస్: వేటపాలెం మం డలం రామన్నపేట గ్రామ ంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సచివాలయ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్, టిడిపి సీనియర్ నాయకులు గొల్లప్రోలు కృష్ణ, టిడిపి వేటపాలెం మండల అధ్యక్షులు గుత్తి సీతారామాంజనేయులు, రామన్నపేట గ్రామ అధ్యక్షుడు ఉమ్మటే శంకర్, స్థానిక నాయకులు పోతురాజు ,నాగు, భార్గవ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల జిఎస్‌డబ్ల్యూ అధికారిగా మల్లికార్జునరావు

భట్టిప్రోలు, మేజర్ న్యూ స్: జిఎస్‌డబ్ల్యూ అధికారిగా మల్లిఖార్జున రావు నియమితుల య్యారు. ప్రభుత్వం నూతనంగా ఈ పోస్టును ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎస్ వెంకట రమణ తెలిపారు. నూతనంగా నియమించబడిన జిఎస్ డబ్ల్యూ అధికారి మండల పరిధిలోని సచివాలయాల అధికారులతోసర్వే చేయించడం తదితర కార్యక్రమాలను ఆయన చేపడతారని తెలిపారు. ఈ మేరకు మల్లికార్జున రావు బదిలీ ఉత్తర్వుల పత్రాన్ని ఎంపీడీవో వెంకటరమణకు స్వయంగా అందించారు.



## గేదెపై పెద్దపులి దాడి

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అనుములపల్లె లింగమయ్యా కొండ సమీపంలో మేతకు వెళ్లిన గేదపై పెద్ద పులి దాడి చేయగా గేద మరణించింది. అది చూసిన చుట్టుపక్క గ్రామ ప్రజలు పొలాలకు వెళ్లాలంటే భయ భ్రాంతులకు గురవు తున్నారు. ముఖ్యంగా రైతులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టి తిరుగుతున్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | BAPATLA బాపట్ల



## అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీలో మంత్రి స్వామి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ రాజాబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎయిడ్స్ పట్ల అవగాహనతోనే ఈ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించగలమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీలో మంత్రితో పాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ పి.రాజాబాబు, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సుమారు 700 మందితో ప్రకాశం భవనం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని అతిథులు జెండా ఊపి, గాలిలోకి బెలూన్లు వదిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నివారణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల గణనీయంగా కేసులు తగ్గాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి బాలాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎన్జీవో కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



## చీరాలలో సినీహీరో నిఖిల్ సందడి

**మహేంద్రనాథ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న హీరో**

చీరాల, మేజర్‌న్యూస్: సినీ హీరో సిద్ధార్థ్ నిఖిల్ సోమవారం చీరాలలో సందడి చేశారు. తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దలూరి మహేంద్రనాథ్ జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. మహేంద్ర నాథ్‌కు నిఖిల్ కుటుంబ సభ్యులతో ఆప్త సంబంధాలు ఉండటంతో, ఆయన ప్రత్యేకంగా ఈ వేడుకలకు హాజరయ్యారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కటింగ్ చేసి మహేంద్ర నాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అభిమానులు మహేంద్ర నాథ్‌ను గజమాలతో సత్కరించగా, హీరో నిఖిల్ స్వయంగా కేక్ కట్ చేయించి మహేంద్రకు తినిపించారు. నిఖిల్ అభిమానులు, మహేంద్ర అనుచరులు కలిసి వేడుకలు జరపడంతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా, కన్నుల పండుగా జరిగింది.ఈ వేడుకలుకు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పలు పాల్గొన్నారు.





# నీట మునగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు**

**తుపాను హెచ్చరికల నేపథ్యంలో నిజాంపట్నంలో పర్యటించిన కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: దిత్యా తుఫాన్ ప్రభావంతో సాగు భూములు నీట మునగకుండా చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. దిత్వా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ నిజాంపట్నంలో విస్తృతంగా పర్యటించారు. తుఫాన్ షెల్టర్ అంద ుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. పునరావాస కేంద్రానికి ఉపయోగపడేలా లేవని ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అక్కడే ఉన్నా గ్రామ 4వ సచివాలయాన్ని తనిఖీ చేసి భారీ వర్షాలకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉద్దేశంతో జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. మురికి కాల్వ, పంట కాల్వలో గుర్రపు డెక్క, చిల్ల చెట్లను తొలగించాలన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల ను కాపాడేందుకు గజ ఈత గాళ్ళకు పంపిణీ చేసిన



సంరక్ష ణ పరికరాలను లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్, రోప్, ఎయిర్ బెలూన్స్ ను ఆయన పరిశీలించారు. సహాయ చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలని పలు సూచనలు చేశారు. రేపల్లె ప్రధాన కాల్వ వద్ద చెడిపోయిన లాక్కులను కలెక్టర్ పరిశీలించారు. జెసిపి యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం భారతీయ తీర రక్షణ దళం కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. తీర ప్రాంత సంరక్షణపై కమాండెంట్ రాజేంద్ర స్వరూప్ తో అర్థగంటకు పైగా చర్చించారు. భారతీయ రక్షణ దళం పనితీరు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం యంత్రాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నూతనంగా లైట్ హౌస్ నిర్మాణానికి 1.5 ఎకరాల స్థలాన్ని కేటాయించమన్నారు. మేకనైజ్ బోట్లు పర్యవేక్షణ తీరును పరిశీలించి మరియు ఎక్స్ మిల్ట్రీ కాలనీలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. ఆయన వెంట రేపల్లే ఆర్డీవో రామలక్ష్మి, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, తాసిల్దార్ ఎం. శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్. నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్వామి, అధికారులు పాల్గొన్నారు.

# రిమ్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలు అందేలా చూడాలి: కలెక్టర్ పి.రాజాబాబు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు రిమ్స్‌ను కార్పోరేట్ హాస్పటల్స్‌కు ధీటుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో రిమ్స్ హాస్పిటల్ అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 85 శాతం మంది పేద ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారన్నారు. ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే రిమ్స్ హాస్పటల్‌కు వస్తారని ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని ఆయన అధికారులకు చెప్పారు. రిమ్స్ హాస్పిటల్ ప్రాంగణంలో పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా



చేపట్టాలని ఆయన అధికారులకు చెప్పారు. హాస్పిటల్ ప్రాంగణం మొత్తం శుభ్రంగా ఉండే విధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకో వాలన్నారు. రిమ్స్ హాస్పిటల్ అభివృద్ధికి ఆర్కిటెక్‌ల సహాయంతో అవసరం మేర నిర్మాణాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. రిమ్స్ హాస్పిటల్‌కి వచ్చి రోగుల నుండి వస్తువులు సౌకర్యాలపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన్న ఓబులేసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు రిమ్స్ హాస్పిటల్ ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ధర్మకర్తల మండలి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పింఛన్లు అమలులో మనదే తొలిస్థానం

**మొదటి పేజీ తరువాయి** ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మైలవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఒక రైతుకు సబ్సిడీపై ట్రాక్టర్ ను ఈ సందర్భంగా అందజేశారు. అన్నదాతకు ఉపయుక్తంగా ఉండాలని 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అయితే 100 శాతం సబ్సిడీతో కొన్ని వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసి కూడా రైతులకు డబ్బులు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపితే., కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ధాన్యం కొనుగోలు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరూధిని, విద్యుత్ ఈఈ మస్తాన్‌రావు, ఏడిఏ ఎఫ్రాయం, ఏవో వెంకటకృష్ణ, పంచాయతీరాజ్ డివి రమేష్, ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, అనుబంధ విభాగాల నేతలు తదితరులున్నారు.



## కూటమి పాలనలో ప్రజలంతా సంతోషం

**మొదటి పేజీ తరువాయి** 7 వేలు పెన్షన్ గత సంవత్సరం జులై నెలలో ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మూసివేసిన అన్నా క్యాంటిన్లను తిరిగి తెరిపించడంతో పాటు పేదలకు 5 రూపాయలకే టిఫిన్, భోజనంను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో సైడు కాలువలను అభివృద్ధి చేస్తూ భూగర్భ జలాలు పెరిగేలా మ్యాజిక్ డ్రెయిన్స్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఈ గ్రామంలో కూడా మ్యాజిక డ్రెయిన్స్ చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ గ్రామానికి, మల్లవరప్పాడు గ్రామానికి తాగునీటి పథకాలకు 10 లక్షల రూపాయలు వంతున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొత్తగా ఇళ్ళు నిర్మించుకునే పేదవారికి ఇల్లు మంజూరుచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్, ఒంగోలు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వెంకటరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఓ దేవసేన కుమారి, సచివాలయ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.



# హెచ్ఐవి రోగులను వివక్షకు గురి చేయవద్దు





రేపల్లె, మేజర్‌న్యూస్: హెచ్ఐవి రోగు లకు ఉన్న హక్కులు వివక్షకు గురిచే యకుండా ఉండాలని విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సాజిద్ పాషా కోరారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా రేపల్లె ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ఆవరణలో ముఖ్య వైద్య అధికారి డాక్టర్ పృధ్వీ గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యవ్వన ప్రాయంలో ఇప్పుడిప్పుడే ప్రవేశిస్తున్న కొత్త తరాల వారికి ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉన్న అన్ని సామాజిక మాధ్యమాల ద్వారా సురక్షిత శృంగారం కండోమ్ వాడుకం గురించి విస్తృత ప్రచారం చేస్తే ఈ వ్యాధిని దాదాపుగా పూర్తిగా తుద ముట్టించవచ్చు అన్నారు. వైద్యశాల సూపర్నిడెంట్ డాక్టర్ పృధ్వి గణేష్ మాట్లాడుతూ హెచ్ఐవి సూచన వారిని సమాజంలో చిన్న సూపు చూడటం వారిని అవమాన పరచడమేనని వారికి కొన్ని హక్కులు ఉన్నాయని హక్కులను కాలరాసే పరిస్థితి రాకూడదని అని తెలిపారు. తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవి రాకుండా ఉండాలంటే 3 వ నెల నుండి హెచ్ఐవి టెస్ట్ గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా చేయించాలని తెలిపారు. ప్రజలకు ఎయిడ్స్ వ్యాప్తి , నివారణ చికిత్స ఎయి డ్స్ చట్టం 2017 గురించి అవగాహన కలిగి ంచారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ శేవాధికార సంస్థ ప్రతినిధులు సిహెచ్ నాగమల్లేశ్వ రరావు, పార లీగల్ వాలంటీర్ లు తాహిర్ అహ్మద్, అలా మోషే , ఐ సి టి సి కౌన్సిలర్ రాజేంద్రకుమార్, హెడ్ నర్సు ఝాన్సీ, విజ్ఞాన కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ షేక్ రిజ్వానా, విద్యార్థులు, ఐ సి టి సి లాబ్ టెక్నీషన్ ప్రసన్న, ఏ ఆర్ టి స్టాఫ్ నర్స్ సలోమి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సామాజిక వృద్యాప్య పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు గ్రామంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచనల మేర పలు ప్రాంతాలలో పెన్షన్ లబ్ధిదారులకు, సంబంధిత సచివాలయ కార్యదర్శి మంచా నాయక్ తో కలిసి పెన్షన్ పంపిణీ చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా. ఈ సందర్భంగా సాయిబాబా లబ్ధిదారులకు,ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ 6 సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. పెన్షన్ లబ్ధిదారులకు ప్రతినెలా ఒకటో తారీఖునే ఇంటివద్దకే వచ్చి పెన్షన్ పంపిణీ చేయడాన్ని సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పలు వార్డులలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.



## మాజీ ప్రధాని విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్:భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి విగ్రహం ఏర్పాటు పై బాపట్ల చీరాల జాతీయ రహదారి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసేందుకు సోమవారం బిజెపి నాయకులు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోస్తాంధ్ర జోనల్ ఇన్చార్జి నాగోతు రమేష్ నాయుడు, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నవ్ సతీష్ ప్రభాకర్ బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు సీనియర్ నాయకుడు పోతుల సురేష్ రమణబాబు లక్ష్మీనారాయణ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం ఆరపోసుకోవడానికి మార్గం చూపాలి



రేపల్లె మేజర్, మేజర్‌న్యూస్: రైతులు తను పండించిన ధాన్యాన్ని తేమ లేకుండా చూసుకునదుకు హైవే కి ఇరువైపులా తర్పాలిన్ పట్టాలపై ఆరు పోసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని తద్వారా ప్రమాదాలు కూడా అధికంగా జరిగే అవకాశం ఉన్నందున వారికి ధాన్యం అరబోసుకునేందుకు ఒక ప్రదేశాన్ని అధికారులు చూపించాలని వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్ సోమవారం కోరారు. ఆ ధాన్యం ను రాత్రి సమయాలలో ఒక దగ్గరకు భోగు చేసి వాటిపై పట్టాలు కప్పి రాళ్లు పెడుతున్నారని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు అంతే కాకుండ 17% తేమ ఉన్న వడ్లను కొంటున్నారు ఇంకా ఎక్కువ శాతం ఉన్న వడ్లను రైతులు దళారులకు అమ్ముకొని నష్టపోతున్నారని అధికారులు ప్రజాప్రతినిధులు ఎక్కువ శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని కోరారు యూరియా కోసం గతంలో ఇబ్బందులు పడ్డ రైతులు ఇప్పుడు తను పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు వారికి ధాన్యం అరబోసుకునేందుకు మార్కెట్ యార్డ్ లో స్థలం కేటాయించాలని రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు.

## ఘనంగా మహేంద్రనాథ్ పుట్టినరోజు వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం దేవాంగపురి గ్రామ పరిధిలోని శ్రీ స్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తనయుడు చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్ర నాథ్ కు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మద్దులూరి మహేంద్రనాథ్ కు ట్రస్ట్ సభ్యులు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కోశాధికారి, చీరాల వ్యవసాయ కమిటీ డైరెక్టర్ శ్రీమతి పింజల శైలజా మాట్లాడుతూ దేవాంగపురి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, కష్టకాలంలో పిలిచిన వెంటనే స్పందించే వ్యక్తి అని కొనియాడారు. మహేంద్ర నాథ్ కు ట్రస్ట్ సభ్యులు వ్యవస్థాపక సెక్రటరీ డాక్టర్ నాసిక శివాజీ, నాసిక పార్వతి, సజ్జా అనిత, పింజల వెంకట లక్ష్మి, షేక్ ఖాసిమ్ బి, షేక్ అమీర్బీ మొదలగు వారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వామి సేవ నా పూర్వజన్మ సుకృతం: అన్నం



బాపట్ల మేజర్‌న్యూస్: అయ్యప్ప స్వామికి సేవ చేసుకునే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో 41 రోజులుగా మాలధారులకు చద్ది కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా చివరి రోజు శివాలయంలో ప్రత్యేక హెూమాన్ని ఏర్పా టు చేసి పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధల తో పూజలు చేశారు. చివరి రోజు అయ్యప్ప భక్తులకు చద్ది వడ్డించి వారి ఆశీస్సులు అందు కున్నా. అన్నం సతీష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాలదారులకు చద్ది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా గత 21 సంవత్సరాలుగా తన వ్యక్తిగత నిధులతో ప్రతి సంవత్సరం మాలదారులకు అయ్యప్పస్వామి ఆశీస్సులతో సంధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేల మంది స్వాములు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిస్తారని రానున్న రోజుల్లో స్వామివారి కృపతో మరెన్నో కార్యక్రమాలు చేయడానికి ముందుకెళతామని, సద్ది కార్యక్ర మం తాను నిర్వహిస్తున్నప్పటికీ శివాలయం దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలు విజయవంతం అవ్వడానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ పూజలు దేవస్థానం చైర్మన్ బుర్ల రామసుబ్బారావు గురుస్వామి కుటి కం సుబ్బారావు దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. సోమవారం కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ ప్రారంభించారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, మెయిన్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ నివారణకు తీసికోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఐక్యుఎసీ కోఆర్డినేటర్ ఆర్. ప్రసన్నబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవి శివయ్య, రెడ్‌క్రాస్, రెడ్ రిబ్బన్ కోఆర్డినేటర్ యు. గోపికృష్ణ, ఎన్‌సీసీ ఆఫీసర్ వి. సాంబమూర్తి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు కొండంత భరోసానిస్తున్న ఎన్టీఆర్ భరోసా: పిల్లి మాణిక్యరావు

చీరాల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేద ప్రజలకు కొండంత భరోసానిస్తాయని ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. సోమవారం చీరాల మండలం విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయనగర్ కాలనీ గ్రామంలో దాదాపు నెలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, డప్పు, చెప్పు కళాకారులకు రూ. 13 లక్షలు, సంవత్సరానికి రూ. 1 కోటి 56 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతేకాకుండా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేతలకు, మత్స్యకారులకు, రైతులకు, మహిళలకు వివిధ వర్గాల వారికి అనేక రకాలుగా పెద్దపీట వేస్తుందని, ఇది చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి నిత్యం కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడే తప్ప మరేది లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం కాలనీ గ్రామ కమిటీ సభ్యులు తేళ్ళ ప్రసాద్, రత్నరాజు మాస్టర్, ఉసురుపాటి ముసలయ్య, తేళ్ళ లక్ష్మయ్య, వంశీ, చైతన్య, దుడ్డు రవీంద్ర కూటమి పార్టీ నాయకులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




బాపట్ల, మేజర్‌న్యూస్ : డిసెంబర్ ఒకటి అంతర్జాతీయ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని సోమవారం బాపట్లలో జరిగిన కార్యక్రమంలో బాపట్ల జిల్లాలో హహెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన కొరకు మరియు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వారికి పోషకాహారం అందించడంలో ఆగస్టు 12 నుండి నవంబర్ 30 వరకు జరిగిన ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ అవగాహన కార్యక్రమాలను జిల్లాలో క్షేత్రస్థాయి వరకు అన్ని వర్గాలకు ప్రజలకు చేరువే విధంగా సుమారు 25వేల మందికి విద్యార్థులకు ప్రభుత్వ సంస్థ ప్రతినిధులకు రెవెన్యూ కు పోలీసుకు ఇంటింటికి కరపత్రాలు దగ్గర సమావేశాల ద్వారా అత్యధిక కార్యక్ర మాలు సుమారుగా 100 రోజుల్లో 150 కార్యక్ర మాలు నిర్వహించినందుకు విశేష కృషిచేసిన మేదరమెట్ల హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ కు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయ, బాపట్ల జిల్లా లెప్రసీ టి బి మరియు ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ వి సోమల నాయక్ ఉత్తమ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ కు గా ప్రశంసా పత్రం మెమొంటోతో సత్కరించటం జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలో బాపట్ల జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాలను అనుసరించి ఎన్టీఆర్ భద్రతా భరోసా పెన్షన్ల పంపిణీ సిబ్బంది ద్వారా ఈ రోజు తెల్లవారుజాము నుండే లబ్దిదారులకు ముమ్మరంగా పంపిణీ చేయడం జరుగుతుంది. 32 వ వార్డు హయ్యర్ నగర్ నందు మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథ రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు నూరుశాతం పెన్షన్ ల పంపిణీ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

# ఎయిడ్స్‌పై చైతన్యగళం




బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: : డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీతో ప్రజల్లో అవగాహన డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, బాపట్లలో ఎయిడ్స్ అవగాహనా దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్‌పై సామాజిక చైతన్యం పెంపొందించే ఉద్దేశంతో ఎయిడ్స్ అవగాహన ర్యాలీను ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు నిర్వహించారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు ఎయిడ్స్ నిరోధం జీవన రక్షణ వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ నాయకత్వం వహించారు. ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ చర్యలు, మరియు సమాజంలో అవ గాహన ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. కార్యక్ర మంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్. వినోద అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇ. గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాలు అందించారు. ఎయిడ్స్ ఒక ప్రమాదకర రోగం అయినప్పటికీ, అవగాహన, జాగ్రత్తలతో పూర్తిగా నియంత్రిం చగలిగినదే అని వారు పేర్కొన్నారు. అలాగే కుమారి ఎం.డి. భావన, డాక్టర్ వై. దిలీప్‌సేన్ మరియు అధ్యాపకులు ర్యాలీలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన ర్యాలీ ద్వారా ఆరోగ్య చైతన్యం పెంపొందించారు. ర్యాలీ ద్వారా సమాజంలో రోగం కన్న అవగాహన అవగాహన లోపమే ప్రమాదకరం అన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగలిగామని నిర్వాహకులు తెలిపారు.



## పింఛన్లు పంపిణీ చేసిన బిఆర్‌కె

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలోనే రెట్టింపు ఉత్సాహంతో ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయాన్నే ఆరు గంటలకల్లా అర్హులకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ ఆదేశాలతో సోమవారం ఉదయాన్నే పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, స్వర్ణాంధ్ర బోటు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టిడిపి నాయకుడు నాయుడు నరసింహమూర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## 6జి ప్రయోగశాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం నిర్వహించిన బహుళ జాతి సంస్థ అయిన హేచినాయిక్స్, కళాశాల ఈసీఈ విభాగం మధ్య ఈనెల 3నా 6జి సాంకేతికతపై జరిగే పరస్పర అంగీకార ఒప్పందము గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రిన్సిపాల్, ఈసీఈ విభాగ అధిపతి, అధ్యాపకులు పాల్గొనడం జరిగింది .నూతన పరిజ్ఞానం పెంపొందించుటకు, అధ్యాపకులను కూడా ఈ క్రొత్త 6జి సాంకేతికలో నైపుణ్యతకు ఈ ఒప్పందం ఎంతో దోహదం చేస్తుందని ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు తెలియజేసినారు .ఈ కార్యక్రమమును ఉద్దేశించి కళాశాల సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి నూతన సాంకేతికత యొక్క ప్రాముఖ్యత, ఉపయోగాలు ఇంజనీరింగ్ కళాశాలల పురోగతికి ఎంతో అవసరమని తెలియజేసినారు. భవిష్యత్తులో కృత్రిమ మేధా, వివిధ రంగాల్లో 6జి సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ రమాదేవి వివరించినారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి ఆచార్య బి చంద్రమోహన్, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.




## పెంచలయ్యను హతమార్చిన ముఠాను శిక్షించాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి ఆర్టీసీ బస్టాండు వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెంచలయ్య పై దాడి చేసి దారుణంగా హతమార్చిన మాఫియా డాన్ కామాక్షి టీమును కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా మాఫియా టీం కి వెన్నులో వణుకు పుట్టేలా శిక్షలు అమలు చేయాలని ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అన్నారు. పెంచలయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుని కుటుంబానికి దారి చూపాలని పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తంగరాల వెంకటేశ్వర్లు, ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు కావూరి రఘు చంద్, అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, జాగర్లమూడి శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, రావులపల్లి కోటేశ్వరరావు, ఆదాం, సామేలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు షాక్‌తో ఇద్దరు మృతి



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: మండ లంలోని కొత్త అన్నసముద్రం గ్రామం లో విద్యుత్ ఘాతానికి గురై ఇద్దరు ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తులు మృతి చెందారు. మృతులు పచ్చిలగొర్ల విజయ్(40), వీర్నపాటి దేవయ్య (35)తమ కాలనీలో క్రిస్మస్ స్టార్ ఏర్పాటు చేస్తూ ఉండగా విద్యుత్ షాక్ తగలటంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.

## అవగాహన లోపంతో మహిళల్లో అనారోగ్యాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: మహిళల్లో అవగాహన లోపంతో ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణం అవుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలో మెప్మా వారి ఆధ్వర్యంలో సఖి సురక్ష (మహిళల ఆరోగ్యానికి సురక్ష కవచం) హెల్త్ క్యాంప్ ను ప్రారంభించి అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ పోషకాలు ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రోజు తీసుకునే ఆహారంలో పౌష్టికాలు లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి అని గర్భిణీలు బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవడంతో మంచి ఆరోగ్యం వస్తుందన్నారు ఎక్కువ మంది మహిళలు గర్భాశయం రక్తహీనత వంటి వ్యాధులు బారిన పడుతున్నారని వారికి పౌష్టికాహారం చాలా అవసరం అన్నారు. కమిషనర్ కే సాంబశివరావు మాట్లాడుతూ పరిశుభ్రత వైద్య సేవలపై సరైన అవగాహన లేకపోవడంతో క్యాన్సర్ లాంటి భయానిక వ్యాధులు బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్ వంటి వ్యాధులను తొలి దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని కానీ అవగాహన లేమితో వ్యాధి నిర్ధారణ ఆలస్యం కావడంతో ప్రాణాంతకంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుపాను హెచ్చరికతో ఆందోళన



వేటపాలెం, మేజర్‌న్యూస్ : ఇటీవల మొంతా తుఫాన్ కారణంగా మండలంలోని పంచాయతీ సెక్రటరీలు భారీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. తుఫాన్ సమయంలో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులు ఇంకా అందకపోవడంతో, పలువురు సెక్రట రీలు సొంత ఖర్చులతోనే పునరుద్ధరణ చర్యలు చేపట్టినట్లు సమాచారం. తీవ్ర ప్రభావిత గ్రామాల్లో ఒక్కో సెక్రటరీ 50 వేలు నుండి లక్ష వరకు సొంత డబ్బు ఖర్చుచేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, వచ్చిన దిత్వా తుపానును సమర్థంగా ఎదుర్కొనేందుకు పంచాయతీ సెక్రటరీలు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అయితే, మొంతా తుఫాన్ సమయంలో పెట్టిన ఖర్చులు ఇప్పటికీ రాకపోవడంతో అధికారుల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. గత సమావేశంలో తుఫాన్ ఖర్చుల నిమిత్తం నిధులు కేటాయించామని కలెక్టర్ ప్రకటించినప్పటికీ, అవి ఫీల్డ్ స్థాయికి చేరకపోవడంతో పంచాయతీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పెట్టిన సొంత డబ్బులు తిరిగి రాకపోవడం వల్ల ఆర్థిక ఒత్తిడి పెరిగిందని ఒకరి కొకరు గుసగుసలాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో, పంచాయతీ సెక్రటరీలు జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించాలని, మొంథా సమయంలో చేసిన ఖర్చులను వెంటనే విడుదల చేయా లని కోరుతున్నారు. కొత్త తుఫాన్ భయం ముందు నిలబడి పనిచేయాలంటే నిధుల విడు దల అత్యవసరమని స్పష్టం చేస్తున్నారు.

## సెల్ టవర్ నిర్మాణ పనుల నిలుపుదలకు వినతి



చీరాల, మేజర్‌న్యూస్: సోమవారం చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో నూతనంగా ప్రారంభించిన సెల్ టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ, 17వ వార్డు కౌన్సిలర్ మరియు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ ప్రజలతో కలిసి మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ మాట్లాడుతూ, సెల్ టవర్ నిర్మాణం వల్ల ఆ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలు ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో, నిర్మాణ పనులను తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్ అబ్దుల్ రషీద్ ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ప్రజలు, మహిళలు, మరియు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు ఎప్పుడు: ఎస్‌టియు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏలు పెండింగ్ బకాయిలు మోక్షం ఎప్పుడని ఏఐఎస్టిఎఫ్ జాతీయ కోశాధికారి జోసఫ్ సుధీర్ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పట్టణంలోని ఎన్జీ హెూమ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశం బడుగు శ్రీనివాస్ అధ్యక్షా సోమవారం నిర్వహించారు. జోసఫ్ సుధీర్ మాట్లాడుతూ 2023 జూలై నెల నుండి 12వ పి.ఆర్.సి ఎత్తడం లేదని 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని అప్పటివరకు 30% మధ్యంతర మృతి వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో తీవ్రమైన ఉద్యమాన్ని చేయడానికి ఎస్టియు ముందుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం ఒక డీఎనే ప్రకటించి చేతులు దులుపుకుందని ఇంకా మూడు డిఏలు పెండింగ్లో ఉన్నాయని ఇది సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ టి యు జిల్లా శాఖకు జరిగిన ఎన్నికకు బాపట్ల జిల్లా అధ్యక్షులుగా బడుగు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా బొంత వెంకటేశ్వర్లు ఆర్థిక కార్యదర్శిగా పివి నాగరాజు గౌరవ అధ్యక్షులుగా చందా నరసింహారావు కార్యవర్గ సభ్యులుగా ఉపాధ్యాయులు ఎన్నికయ్యారు.



## పింఛన్ల పంపిణీలో పోట్ల గోవిందు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ హామీలు రాష్ట్రవ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతూ సూపర్ సక్సెస్ అవుతున్నాయని పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని ఐటివరం, సిద్ధాన్నపాలెం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల చేతుల్లోకి స్వయంగా పెన్షన్ అందజేస్తూ వారి సమస్యలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు పొందుతున్న పెన్షన్ పట్ల సంతృప్తి వ్యక్తం చేయడంతో కార్యక్రమానికి మరింత ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా పోట్ల గోవిందు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంపు రాష్ట్రంలో విప్లవాత్మక మార్పుకు నాంది. ప్రతి నెలా 1వ తేదీకి పెన్షన్లు అందేలా ప్రభుత్వం శాశ్వత విధానాన్ని రూపొందించింది. కార్యక్రమంలో ఏవో మరియదాసు, సోమేపల్లి సుబ్బారావు, మేకల సుబ్బయ్య, మేకల మన్నెయ్య, మేకల కిష్టయ్య, మగులూరి వెంకటేశ్వర్లు, గుంజే అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ స్థలాల కేటాయింపుపై వివాదం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఆటోనగర్ ఏర్పాటు కోసం దశాబ్దాల క్రితం కేటాయించిన స్థలాలను పరిశ్రమల పేరుతో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ తదితర బయటి ప్రాంతాల వారికి కేటాయించడాన్ని ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ స్థలాలు ఆటోనగర్ సభ్యులకే ఇవ్వాలని, ఇతరులకు ఇచ్చిన ప్లాట్లు, అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ నాయకులు సోమవారం ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. 40 ఏళ్ల పోరాటం మాది – ఫలాలు ఇతరులకు కాదు అంటూయూనియన్ నాయకులు ఎమ్మార్వో కార్యాలయం వద్ద గుమిగూడి తమ నిరసనను వ్యక్తం చేశారు. యూనియన్ కార్యదర్శి శంకర్రావు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా ఈ స్థలాన్ని దురాక్రమణదారులు, ఇసుక వ్యాపారుల నుండి, అక్రమంగా కోర్టులో కేసు వేసిన వారి నుండి అనేక అడ్డంకులను ఎదుర్కొని కాపాడుకున్నామని తెలిపారు. అప్పటి ప్రజాప్ర



తినిధులు, శాసనసభ్యులు తమకు సహకరించి రోడ్లు వేయించడం, విద్యుత్ స్తంభాలు వేయించి కనెక్షన్లు ఇవ్వడం వంటివి చేశారని గుర్తుచేశారు. లక్షలాది రూపాయల ఖర్చు: వీటన్నిటి కోసం ఆటోనగర్ సభ్యులు ఏపీఐఐసీకి వేలాది రూపాయలు డబ్బులు కట్టారని, హైకోర్టులో కేసును రద్దు చేయించడానికి తీవ్రంగా శ్రమించారని, అలాగే డీడీలు, చలానాలు, సభ్యత్వ రూపంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేశామని వివరించారు. చీరాల ఆటోమొబైల్ వృత్తిలో ఉన్నవారు షాపులు, కారా?నాలు పెట్టుకోవడానికే తప్ప, బయటి వారికి ఇవ్వడానికి కాదని స్పష్టం చేశారు. చీరాల ఆటోనగర్ అనే పేరు ఆటోమొబైల్ వృత్తి దారుల కోసమే ఉద్దేశించినదని తెలిపారు. కోర్టును ధిక్కరించి కేటాయింపులు ఏమిటని ప్రశ్నించారు. స్థానిక ఆటోమొబైల్ వృత్తిదారుల ప్రయోజనాలను విస్మరించి, కొం తమంది వ్యాపారం చేసి బయటి వారికి స్థలా లను కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని యూని యన్ ఆరోపించింది.

ఆటోనగర్ సభ్యత్వం లేని వారికి పరిశ్రమల పేరుతో ఇచ్చిన ప్లాట్ల కేటాయి ంపులు తక్షణమే రద్దు చేయాలని, ప్రస్తుతం ఈ స్థలంపై రెండు కేసులు హైకోర్టులో నడుస్తున్నా యనివెంటనే నిర్మాణాలు నిలిపివేయా లని, బయటి వారికి ఇచ్చిన అను మతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూని యన్ కార్యదర్శి శంకర్రావు, ఉపాధ్యక్షులు దావూద్ భాష పఠాన్, సభ్యులు పి. కొండయ్య, రామిరెడ్డి, రామయ్య, బిట్రా పాండురంగారావు పాల్గొన్నారు.




## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,96,327లు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,96,327 రూపాయలు వచ్చినట్లు ఈఓ శ్రీగిరి రాజ నరసింహాబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజా టికెట్లు విక్రయం ద్వారా 48,480 లడ్డుప్రసాదం అమ్మకం ద్వారా 22,620 శాశ్వత అన్నదాన పథకానికి 1,05,729 పంచామృత అభిషేకం పూజలకు 16,548 స్వామివారి శ్రీపాద కానుకల వలన 3000 మొత్తం 1,96,327 రూపాయలు వచ్చినట్లు శాశ్వత అన్నదాన పథకానికి సిఎస్ పురం వాస్తవ్యులు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి(లేటు) గోపమ్మల కుమారుడు పాలకొల్లు వెంకట విజయకుమార్ రెడ్డి, నవ్యదీపికా దంపతులు సాయిహర్షిత 50,116 రూపాయలు ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో ఇచ్చినట్లు ఇఓ నరసింహాబాబు తెలిపారు.



## పాఠశాలల్లో రికార్డులు పరిశీలించిన: ఎంఈఓ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం మరియు రికార్డులు నిర్వహణ పక్కాగా ఉండేలా చూడాలని నిజాంపట్నం మండల విద్యా శాఖ అధికారి ఆర్. శోభా చంద్ అన్నారు. సోమవారం నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ మిలటరీ కాలనీలో ఉన్న ఎం పి యు పి ఎస్, ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు, మధ్యాహ్నం భోజనం, రికార్డులను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థులు అధ్యాయన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం మెనోని పక్కాగా అమలు భోజనాన్ని రుచి చూశారు. విధి నిర్వహణల ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. ఆయా పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. బాబయ్య, షేక్ సుఫియా, ఉపాధ్యాయులు ఉన్నారు.

## స్వయం సహాయక గ్రూపుల్లో రూ.4.5 లక్షలు స్వాహా



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: డ్వాక్రా సంఘాలకు చెందిన గ్రూప్లోకి చెందిన నాలుగున్నర లక్షల రూపాయలను బ్యాంకు మిత్ర స్వాహా చేశాడని డ్వాక్రా మహిళలు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు మండలంలోని ఉల్లగల్లు గ్రామానికి చెందిన ఐదు గ్రూపుల సభ్యులు నిరసన తెలిపారు ఆ గ్రామానికి చెందిన ఏపీజీబీ బ్యాంకుకు చెందిన బిజినెస్ కరస్పాండెంట్ మోహన్ రెడ్డికి ప్రతినెల తాము చెల్లించే పొదుపుతో పాటు తీసుకున్న రుణానికి సంబంధించి డబ్బులు మహిళలు ఇస్తున్నారు. ఆ మహిళలు ఇచ్చే నగదును బ్యాంకు ఖాతాలో జమ చేయకుండా స్వాహా చేశాడని మహిళలు ఆరోపిస్తున్నారు ఆ గ్రామానికి చెందిన మహా లక్ష్మి గ్రూప్‌లకు రూ.75వేలు, గంగా గ్రూప్‌కు రూ.34వేలు, సాయి మణికంఠ గ్రూపునకు రూ.97వేలు, శ్రీ లక్ష్మీ ప్రసన్న గ్రూప్‌కు రూ.1, 35,000లు, శ్రీ లక్ష్మీ గ్రూప్‌కు రూ.1,05000 డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా స్వాహా చేసుకున్నాడని మహిళలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎంపీడీవో కార్యాలయం నిరసన తెలుపు తూ మండల ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేశారు తమకు న్యాయం చేయాలని డ్వాక్రా సంఘాల మహిళలు కోరుతున్నారు.

## సంక్షేమ పథకాల ఆద్యులు సీఎం చంద్రబాబు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయన సంక్షేమాన్ని మన రాష్ట్రంలో చంద్రబాబు అమలు చేస్తున్నారని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం దర్శి పట్టణఅధ్యక్షులుపుల్లలచెరువు సత్యనారా యణ (చిన్న) ఆధ్వర్యంలో పట్టణ వార్డు అధ్యక్షులు, క్లస్టర్లు/యూనిట్/బూత్ ఇంచార్జిలు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు సంబం ధిత సచివాలయ పెన్షన్ పంపిణీ సిబ్బంది తో కలిసి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో దర్శి మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపా రావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చ య్య, దర్శి ఎ.యం.సి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి పట్టణ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జి మధు, మోహన, శోభారాణి, పుల్లలచెరువు చిన్న, వార్డు కౌన్సిలర్ పసుపులేటి దత్తాత్రేయ, యాదగిరి వాసు, మాల్యాద్రి, బేల శ్రీను, కంచర్ల శ్రీనుబాబు, మలగా శివ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మండల దీక్షలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్ : అయ్యప్ప స్వామిపై భక్తి విశ్వాసా లతో మండ లంలో మండల దీక్షలు ఘనం గా ప్రారంభమయ్యాయి. కఠోర నియమాలతో 41 రోజుల పాటు అయ్యప్ప మాలను ధరించే దీక్షకు సోమ వారం చిన్నగంజాం మండ లంలోని శ్రీ భాలకోటేశ్వరాలయంలో వంద మందికి పైగా స్వాములు సతీష్ గురుస్వామి ఆధ్వర్యంలో మాలను స్వీకరిం చారు. సంక్రాంతి జ్యోతి దర్శనార్థం స్వాములు మాలధారణ చేస్తున్నట్లు గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడాయి. వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయకమిటీ సభ్యులు, అయ్యప్ప శివభవానీ స్వాములు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీలో మన్నేపల్లి కార్తీక్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో సోమవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో పంచాయతీ వార్డుమెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తిక్ నాయుడు పాల్గొని పలువురికి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ప్రతినెలా ఒకటవతేదీ ఉదయాన్నే పింఛన్లు పంపిణీ చేయడం రికార్డు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు, సచివాలయ సిబ్బంది, పింఛన్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పేద ప్రజల్లో ఆనందం నింపడమే కూటమి లక్ష్యం

దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టువంటి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత సాగర్ ఆదేశాలతో దర్శి మండలం రామచంద్రపురం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పార్టీ కార్యకర్తలు, అంగన్వాడి గ్రూప్ లీడర్స్ తో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దీపం పథకం కానీ అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఒక్కటి కూడా నెరవేర్చ డం జరిగింది. ప్రజలందరూ కూడా కోటం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అందుకొని ప్రభుత్వానికి మద్దతుగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వెంకటేశ్వర్లుతో పాటు మహిళలు మైలా కోటేశ్వరి, మోతుకూరి సైదా సాని, పిచ్చయ్య, కృష్ణ, సచివాలయ సిబ్బంది హరిత, శ్రీజ, లావణ్య, ప్రసన్న, రమేష్, శ్రీను, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీ గ్రామ సభ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన నిధులపై సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని జాల్లపాలెం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఏపీవో శ్రీనివాస నాయక్ వెల్లడించారు. ఈ గ్రామ సభలో ఎపిఓ శ్రీనివాసనాయక్, సోషల్ ఆడిట్ డిఆర్‌పి మోహన్, నాగభూషణం, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నగంజాంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం సచివాలయ సిబ్బంది ప్రారంభించారు. లబ్ధిదారుల ఇళ్లకు ప్రత్యక్షంగా వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేశారు. ఎంపీడీవో ధనలక్ష్మి ఈ సందర్భంగా పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలించి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందించారు. మొదటి రోజే పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీ జరిగేలా ప్రణాళిక రూపొందించినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా నూతన పింఛన్ల పంపిణీ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు, గిద్దలూరు నియోజక వర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సోరెడ్డి మోహన్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు సైదులు, దూదేకుల ఆదాం టిడిపి సీనియర్ నాయకులు, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలోని నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బేస్తవారిపేట మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాలను మెరుగుపరచేందుకు ప్రతి చిన్న సహాయ చర్యఅది పింఛన్ల రూపంలో అని భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు దూదేకుల కాసిం పీరా (సైదులు), బెస్తవారిపేట ఉప సర్పంచ్ మట్ట రమేష్, బెస్తవారిపేట క్లస్టర్ ఇన్చార్జి ముప్పూరి రాము, యూనిట్ ఇన్చార్జి రోషన్‌బాబు, సందు రమేష్, పానుగంటి నరసింహ, అనుముల శ్రీనివాసులు, షేక్ అబ్దుల్లా అజిత్, షేక్ ఖాదర్ వలి, షేక్ దస్తగిరి, అమృత రాజు, మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి దూదేకుల శివ, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితులు పాల్గొన్నారు.



## మహిళా మార్ట్ అక్రమాలపై విచారణ చేపట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో మహిళా మార్ట్ పేరుతో భారీ స్థాయిలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజల నుంచి వసూలు చేసిన మొత్తం డబ్బును సభ్యులకు వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య భవనంలో జి.రమేష్ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో ఎస్కే బాబు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. మార్ట్ విషయంలో ప్రభుత్వం, జిల్లా అధికారుల నిర్లక్ష్యమే అవినీతి పెరగడానికి కారణమని పార్టీ తీవ్ర విమర్శలు చేశారు. 2022లో వైయస్సార్ ప్రభుత్వం మహిళా మార్ట్ పేరుతో పొదుపు సంఘాల సభ్యుల వద్ద నుండి ఒక్కొక్కరికి 150 రూపాయలు చొప్పున 50



డివిజన్లలో కలిపి సుమారు రూ.55లక్షలు వసూలు చేసినట్లు వారు ఆరోపించారు. అలాగే ఆర్పీల వద్ద నుంచి ఏసీ-ఫ్యాన్ లు ఏర్పాటు చేస్తామని చెప్పి ఒక్కొక్కరి నుంచి 3,000 రూపాయలు, మొత్తం 6 లక్షలు వసూలు చేశారన్నారు. మొత్తంగా 68 లక్షల రూపాయలు సేకరించినప్పటికీ, ప్రస్తుతం ఖాతాల్లో కేవలం 27 లక్షలు మాత్రమే ఉండటం భారీ గోల్‌మాల్‌కు నిదర్శనమని పార్టీ నాయకులు ఆరోపించారు. దర్యాప్తు పేరుతో నెలల తరబడి కాలం గడుపుతున్న అధికారులను సిపిఎం తీవ్రంగా దుయ్యబట్టారు. మహిళా మార్ట్ వ్యవహారంపై తక్షణమే ప్రత్యేక దర్యాప్తు చేపట్టి దోషులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సేకరించిన మొత్తం డబ్బును సభ్యులకు వెంటనే రిఫండ్ చేయాలని పార్టీ డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, ఎన్. వీరాస్వామి, నగర నాయకులు ఎస్‌డి హుస్సేన్, టి.మహేష్, బివిరావు, జి. ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో ఆదివారం రాత్రి తీకెనంవారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అరటిబోదెలతో ఏర్పాటు చేసిన మండపాలను రకరకాల పూలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదాతలచే అర్చకులు శ్రీకృష్ణశర్మ మహాగణపతి, సుబ్రహ్మణేశ్వరస్వామి, అయ్యప్పస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి పంచామృత ఫలాభిషేకం వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి అనంతరం అలంకరణ చేశారు. అనంతరం మహాపడి పదునెట్టాంబడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉభయదాతలచే మహాపడి వెలిగించి కర్పూరహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా ఉభయదాతలు మలాధారణ స్వాములకు, గ్రామస్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అమలయ్యే సంక్షేమం దేశానికే ఆదర్శం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని మాజీ మండల టిడిపి అధ్యక్షులు మాజీ సొసైటీ అధ్యక్షులుమట్టా సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని మారేళ్ళ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సుబ్బారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుంద న్నారు. సూపర్‌సిక్స్ పథకాలలో హామీలు అన్నిటిని కూటమి ప్రభుత్వ నెరవే ర్చిందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీలో ఎంపిడివో గంగాధర్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇమ్మిడి చెరువు, మోటుపల్లి తదితర పంచా యతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ సోమవారం పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకొని అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు: మురహరి నరసయ్య



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: స్థానిక మండలంలోఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి పిచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గంటా లక్ష్మిరెడ్డి, కొప్పుల బాల వెంకటేశ్వర రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, కత్తి మత్తయ్య, వేశపోగు నిరీక్షణ, వేశపోగు ప్రమీల, వీరబ్రో చిన్నయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఎంపిడివో



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీని స్థానిక ఎంపీడీవో స్వానికొమ్ము సత్యం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని అల్లినగరం బ్రాహ్మణపల్లి నల్లగుంట్ల గ్రామ పంచాయతీలోని పెన్షన్ల పంపిణీ పరిశీలించి అక్కడ కొంతమంది సామాజిక భద్రత పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సుమారు 5542 మందికి గాను రెండు కోట్ల 55 లక్షల 69 వేల నగదును 87శాతం పెన్షన్ల రూపంలో పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో విచ్చలవిడిగా గంజాయి స్మగ్లింగ్ జరుగుతుంటే ప్రభు త్వం, అధికారులు ఏం చేస్తున్నారని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సిపిఎం పార్టీ కార్యకర్త పెంచలయ్యను అతి దారుణంగా హత్య చేయటం దారుణమని హత్యకు పాల్పడిననిందితులను కఠినంగా శిక్షించాలని, కొమ్ముకాస్తున్న నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. యువకులను గంజాయికి బానిసలు చేస్తూ లక్షల సంపా దిస్తూ రాజకీయ నాయకులతో ఫోటోలు దిగుతూ తమ స్మగ్లింగ్ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా యదేచ్ఛగా వ్యాపారం చేస్తూ యువకులను బానిసలుగా చేస్తున్నా వ్యక్తులపై కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచలయ్య కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని శ్రీనివాసులు కోరారు.



## పింఛన్లు పంపిణీ చేసిన తెదేపా, జనసేన నాయకులు

పంగులూరు, మేజర్‌న్యూస్:వృద్ధులు, వికలాంగుల, వితంతువుల జీవితాల్లో వెలుగులు నింపి వారికి అండగా ఉండడం కోసమే ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ కుక్క పల్లి ఏడుకొండలు అన్నారు. సోమవారం మండలంలోని ముప్పవరం గ్రామంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. భర్త కి పెన్షన్ వస్తూ చనిపోయిన వారి పెన్షన్ వారి భార్యకి ఇచ్చే న్యూఫోజు పింఛను ఇటీవల చనిపోయిన అమరనేని లక్ష్మీనారా యణ పెన్షన్ వారి భార్య శోభారాణికి పెన్షన్‌ను కుక్క పల్లి ఏడుకొండలు అందజేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి అధికారులతో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అద్దెపల్లి యోహాను, గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరియదాసు, గ్రామ నాయకులు తిరుమలశెట్టి వీరాంజి, దాసరి రమేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హక్కును ప్రతి వృద్ధుడికి అందించాలి

### లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేసిన వేమూరి రామయ్య



పీసీపల్లి, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హక్కును ప్రతి వృద్ధుడికీ అందించాలని టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య అన్నారు. సోమవారం పిసిపల్లి గ్రామపంచాయతీలోని నెలపాటి పల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేశారు. పంపిణీ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కంచర్ల వెంకయ్య, బూత్ ఇన్చార్జిలు బద్దిపూడి ఎబినేజర్, కేతినేని గురవయ్య, గోగడ మాలకొండయ్య, మూలే వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందుతుందని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు స్పష్టం చేశారు. గంగాపాలెం గ్రామంలో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. పెన్షన్ నిలిపివేతపై కొన్ని వర్గాలు చేస్తున్న ప్రచారం పూర్తిగా తప్పుడు దేనని ఆయన ధ్వజమెత్తారు. రాజకీయాలు పక్కన పెట్టి అర్హులైన ప్రతి పేదవానికి పెన్షన్ అందించడం కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎరీక్షన్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా మొదటి తేదీన వేల కోట్ల పెన్షన్ పంపిణీ జరుగుతోందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో 30 ఏళ్ల పరిపాలనా మార్పు ఈ సందర్భంగా ఎరీక్షన్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ మూడూ దశాబ్దాల్లో ఆయన చేసిన పరిపాలనా సంస్కరణలు, పేదల కోసం అమలు చేసిన సంక్షేమా కార్యక్రమాలు రాష్ట్ర చరిత్రలో మైలురాళ్లు అని కొనియాడారు.

**మినీ గోకులం షెడ్లకు శంకుస్థాపన పాడి రైతులకు ఊరట** గ్రామంలో మినీ గోకులం షెడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం పాడిరైతుల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని గోకులం షెడ్లను భారీగా మంజూరు చేస్తోందని తెలిపారు. వైసీపీ పాలనలో విస్మరణకు గురైన గోకులం షెడ్లకు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తున్నాం. పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకల పెంపకానికి అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆయన అన్నారు. పశువులకు తగిన స్థలం ఉన్న రైతులకు మినీ గోకులం పేరుతో షెడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చేయూతనిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎంపీడీవో శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో దర్శి పోవు రోడ్డులో ఉన్న హరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానంలో దేవస్థానం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి డాక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేసి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామివారికి తెల్లవారుజామున నుంచి గంధం నెయ్యి పసుపు కుంకుమ పాలు తేనెలతో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మహా యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. పడిపూజ కార్యక్రమంలో గుంటూరు చెందిన లోహిత్ స్వామి భజన బృందం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్వామివారి దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. అర్చకులు బెల్లంకొండ శ్రీనివాస్ వచ్చిన భక్తులకు గోత్రనామాలు చదివి ఆశీర్వాదాలు అందజేశారు. భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతిలో గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి మాగుంట సుబ్బరామిరెడ్డిని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు గ్రామీణ ప్రాంతాలలో కళాశాలల్లో ఏర్పాటు చేశారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఒంగోలులో పి.వి.ఆర్.మునిసిపల్ బాలుర వున్నత పాఠశాల ఆవరణలో సోమవారం స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ నివాళులర్పించారు. మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి సభలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ జిల్లాలో ని ప్రజా ప్రతినిధులతో పాటు కలిసి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు.




## ఎయిడ్స్ అవగాహన దినోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ ఎయిడ్స్ అవగాహన దినోత్సవ సందర్భంగా ఐయంఎ హాలు నందు జరిగిన సదస్సులో పలువురు సీనియర్ వైద్యులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు ఐయంఎ అధ్యక్షకార్యదర్శులు డా.నాగయ్యానాయుడు, డా.ఆనంద్‌లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా.కె.సుధాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.జాలాది మణిబాబు, పూర్వ ఉపాధ్యక్షులు డా.మన్నే వీరయ్య చౌదరి,డా.జయశేఖర్, ఏపియంసి చైర్మన్ డా.సుబ్బానాయుడు, డా.శివ సీతారామయ్య, డా.జాకబ్ జకర్య, డా.శారా, డా.రాధిక, డా. నాగేశ్వరరావు, డా.మాలకొండా రెడ్డి, డా.జయశేఖర్, డా.కృష్ణ, డా.జి.రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్‌ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్



ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత్ భారత్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో యర్రజర్ల గ్రామంలో ఏడు రోజుల పాటు వివిధ సేవా కార్యక్ర మాలు నిర్వహించారు. నవంబర్ 24 నుంచి 30వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహి ంచినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమా నూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి దేవి తెలియజేశారు. విద్యార్థుల్లో సేవా భావాన్ని నింపేందుకు, గ్రామస్థులకు అవసరాలను తీర్చేందుకు ఈ సేవా కార్యక్ర మాలు ఎంత గానో ఉపయోగపడినట్లు వారు తెలి యజేశారు. ముగింపు కార్యక్రమంలో భాగం గా విద్యార్థు లంతా యర్రజర్ల గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహి ంచారు. పర్యావరణ పరి రక్షణ గురించి గ్రామ స్థులకు అవగాహన కల్పిం చారు. అంతకు ముందు ఆరు రోజుల పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఉచి త వైద్య శిబిరం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు పుస్త కాలు, అట్టల పంపిణీ, 100 మొక్కలు నాటడం, గ్రామస్థులకు డెస్ట్ బిన్ల పంపిణీ, దుప్పట్ల పంపిణీ, అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ తదితర కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాల ంటీర్లు చురుగ్గా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా యర్రజర్ల ఎంపీటీసీ గుండపనేని శ్రీని వాసులు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, గ్రామ స్థులు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమా నూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, క్విస్ కళా శాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభి న ం దించారు. తమ గ్రామాన్ని ఎంచుకుని అనేక మంచి పనులు చేసినందుకు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. ఈ వారం రోజుల కార్య క్రమంలో క్విస్ కళాశాల ఎన్ఎస్ఎస్ హెడ్ డాక్టర్ నవనీత కృష్ణ, పీవోలు శిరీష, వేణుగో పాల్, ఎన్ఎస్ఎస్ ప్రకాశం జిల్లా నోడల్ ఆఫీ సర్ డాక్టర్ వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలోసోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొన్నారు. పట్టణంలోని ఐదోవ వార్డులో సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కొండయ్య పింఛన్లను పంపిణి చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టివేస్తే, సిఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చైర్మన్ మించాల సాంబశివరావు,టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగిపర్తి వెంకటసురేష్ వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్,కౌన్సిలర్లు గోలి జగదీష్, గొట్టిపాటి ఎబినేజర్, యానాదిరావు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో మద్దులూరి మహేంద్రనాథ్ జన్మదిన వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల శాసనసభ్యులు మద్దు లూరి మాలకొండయ్య తనయుడు చీరాల టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ పుట్టినరోజు ను పుర స్కరించుకొని సోమవారం చీరాల దండుబాటలోని కోటయ్య వృద్ధాశ్రమం నందు 31 వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యాన ందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తోలుత మహేంద్ర నాథ్ పుట్టినరోజు కేక్ ను కట్ చేసారు. కార్యక్రమంలో చీరాల సీనియర్ నాయకులు కోటి దాసు, ఎస్ఎస్ ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్టర్ గోలి గంగాధర్, కౌన్సిలర్ మల్లెల లలితా రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటాం: అహర్ హామీ

చీరాల మేజర్‌న్యూస్: ఏఐసీసీ పరిశీలకుడు షారద్ అహర్ సోమవారం పందిళ్ళపల్లిలోని మాజీ శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ నివాసంలో ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేశారు. అనంతరం అహర్ కొణిజేటి చేనేతపురి గ్రామాన్ని సందర్శించారు.

## ఘనంగా గాదె వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: స్థానిక మండలకేంద్రంలోని మూడు బొమ్మల సెంటర్ నందుమాజీ మంత్రి , మాజీ శాసనసభ్యులు గాదె వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గాదే మధుసూదన్ రెడ్డి పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పివి పాలెం గ్రామంలో గల చౌరస్తానందు భారీ కేక్ ను కట్ చేసి మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు ను తెలియజేశారు. మండలంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేకులు కట్ చేసి గాదే యువసేన సభ్యులకు, అభిమానులకు, నియోజకవర్గ ప్రజలందరికీ గాదె మధుసూదన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదే యువసేన అధ్యక్షుడు దేగల రవి రెడ్డి , వందలాదిమంది యువతీ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల అధికారిగా జి.నాగేశ్వరరావు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల సచివాలయాల అధికారిగా జి.నాగేశ్వరరావు పదవి బాధ్య తలు చేపట్టారు. సోమవారం సాయంత్రం ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో మండల గ్రామ సచివా ల యాల అధికారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటేషన్, వీధి ,లైట్లు, అన్ని రకాల సర్వేలపై సమీక్ష నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీలు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలోని ఒంగోలు బస్టాండ్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి ప్రతి నెల ఒకటో తారీఖున పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమంలో సందర్భంగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్యకి ఆధ్వర్యంలో పల్లా మాలకొండయ్య స్వర్ణ యానాదిచే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీమలదిన్నె వెంగయ్య, బిటిఏ నాయకులు ప్రకాశం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి చిన్న కొండయ్య, రిటైర్డ్ ఎన్‌టిపిసి ఉద్యోగి జొన్నలగడ్డ చిన్న వెంకటయ్య, రిటైర్డ్ పోస్ట్ మాష్టర్ కుదారి కొండయ్య, రిటైర్డ్ లైన్ మ్యాన్ మురహరి వెంకటేశ్వర్లు, కనిగిరి నియోజకవర్గం మాలల జేఏసీ అధ్యక్షులు కొటికల బాల బాదుర్ల, ప్రధాన కార్యదర్శి కోటపాటి రమణ, జేఏసీ నాయకులు పలుకూరి భాస్కర్, జొన్నలగడ్డ ధర్మేందర్, కల్లు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అక్రమంగా ఇంటిని కూల్పించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## కలెక్టరేట్ వద్ద నెహ్రూకాలనీ బాధితులు నిరసన

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని నెహ్రూ కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో ప్రభుత్వ డికె భూమిలో ఉన్న ఇంటిని అక్రమంగా కూలగొట్టిన టిడిని నేతలు, మున్సిపల్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి రవి శంకర్ మాట్లాడుతూ బాధితురాలు ఈదా జాస్మిన్ అనే మహిళ నెహ్రూ కాలనీలో డికె భూమిలో గత 20 సంవత్సరాలు రేకుల షెడ్డు వేసుకొని, హోటల్‌లో పని చేసుకొని జీవనం సాగిస్తున్నారు. గత నెల 28వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, పోలీసులు, స్థానిక టిడిపి నేతలు కలిసి జేసిబితో ఇంటి వెనుక భాగం అంతా కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ టిడిపి నాయకులు శ్రీనివాసులు అండదండలతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకొని ఈ భూ దందాకు పాల్పడుతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. అక్రమ భూ కబ్జాకు పాల్పడిన, సహకరించిన




అధికారులుపై అట్రాసిటి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బాధితులతో కలిసి ఆందోలన చేపడతామని రవి శంకర్ హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో యం. వెంకట్, యం. గణేష్, వో. కృష్ణ, సిహెచ్ స్రవతి, మల్లిఖార్జున, ఈద విజయ్, బాలమ్మ, చెన్నమ్మ, ఈద జాస్మిస్, రంగమ్మ, సుమలత, కావేరి, యేసుదాసు, రమణ, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లాలో దర్శిని కలపకపోవడం దారుణం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న మార్కాపురం జిల్లాలో దర్శిని కలపకపోవడం దారుణమని వైసిపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కె.వి రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, ఇంటిలెక్చువల్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొండా అంజిరెడ్డిలు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో మార్కాపురం దర్శి, కనిగిరి, ఎర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గం కలిపి జిల్లాగా ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన పిదప దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపి నూతనంగా ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లాకి తీవ్ర అన్యాయం చేశారు. పశ్చిమ ప్రకాశానికి దొనకొండ చాలా అవసరం, ఆ దొనకొండ ఒంగోలు కేంద్రంగా ఉన్న ప్రకాశం జిల్లా మార్కాపురం జిల్లాలోకి కలిపితే పరిస్థితి చాలా ఘోరంగా తయారవుతుందని వివరించారు. ఈ విషయాన్ని నాయకులు పక్కన పెట్టి కొత్త జిల్లా పేరుతో సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు తన రాజకీయ స్వార్థం కోసం పశ్చిమ ప్రకాశం ప్రజలపై ఉన్నటువంటి కోపంతో



వారిపై ఉన్నటువంటి అసహ్య భావంతో ఆ జిల్లాను ఏర్పాటు చేసి శాశ్వతంగా వెనుకబడిన పేదరికంతో కూడిన ప్రాంతంగా ఆ జిల్లాను తయారు చేయాలనుకోవడం అత్యంత దుర్మార్గం పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం

సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు వరం అని పలువురు టిడిపి నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని పెదగోగులపల్లె, పెదరాజుపాలెం, వి.బైలు గ్రామాల్లో ఆయా గ్రామాలకు చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణంరాజు, యన్.సి.మాలకొండయ్య, దొర తిరపతయ్య, సారె వెంకటసుబ్బయ్య తదితరులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు అదే విధంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి ఆదర్శ పారదర్శక పాలన అందిస్తున్నట్లు నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పింఛన్ల లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. ఆయా గ్రామాల నాయకులు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొత్తపట్నంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతం

టంగుటూరు, మేజర్‌న్యూస్: పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కోటపట్నం గ్రామంలో ప్రత్యేక శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామీణాభివృద్ధి, సమాజంతో అనుసంధానం లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక శిబిరంలో విద్యార్థులు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జివికె మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ అక్కడ మిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కే. రూప అక్కేషు, డీన్ ఫస్ట్ ఇయర్ డాక్టర్ జి.సుబ్బారావు, ఇతర విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎం.మల్లికార్జున్‌రావు, బి.సురేష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.






## రాచవారిపాలెం ఎస్సీకాలనీని సందర్శించిన డిఆర్ఓ ఓబులేసు

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు మండలం రాచవారిపాలెం మాదిగ పల్లె గుండ్లకమ్మ వరద నీటితో వర్షం వచ్చిన ప్రతిసారి ముంపు గురవుతుందదని ఏపి మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, పత్రా బంగారం, దుడ్డు వినోద్ ఆ కాలనీవాసులుతో కలసి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగింది. ఎగువ నుంచి గుండ్లకమ్మ వరదనీటితో మాదిగపల్లె ముంపు గురవుతుందని ప్రత్యామ్నాయంగా మెరక ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చి పునరావాసం కల్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్ పి. రాజబాబు ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి బి.సిహెచ్ ఓబులేసు, ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, మద్దిపాడు తహసిల్దార్ ఆదిలక్ష్మి మాదిగపల్లిను సందర్శించి కాలనీ ముంపు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పత్రా బంగారం, దుడ్డు వినోద్ కుమార్, ఆ కాలని స్థితిగతులను అధికారులకు వివరించారు. గుండ్లకమ్మకు ఆనుకొని మాదిగ పల్లె ఉందని వర్షము మరియు వరద వచ్చిన ప్రతిసారి ఎగువ ప్రాంతంలో గుండ్లకమ్మ గేట్లు ఎత్తిన ప్రతిసారి పూర్తిగా మాదిగ పల్లె ముంపుకు గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ రాజాబాబు దృష్టికి తీసుకు వెళ్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## 95శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం సోమవారం 15 సచివాలయ పరిధిలో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. తూమాడు గ్రామపంచాయతీలో 96శాతం పింఛన్ పంపిణీ పూర్తి చేసినట్టు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ తెలిపారు. ఒకవైపు వాన మరోవైపు పింఛన్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## పింఛన్లు పంపిణీలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సోమవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి పింఛన్లు అందజేసి అనంతరం మాట్లాడుతూ ప్రతినెల ఇంటివద్దకు వచ్చి లబ్ధిదారులకు పింఛన్లు అందజేసి సంక్షేమపాలనలో ఆదర్శంగా నిలిచినట్లు అదేవిధంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు వెంకటరెడ్డి అన్నారు. చెరుకుపల్లె వెంకటరెడ్డి, కత్తులపల్లె రాధారెడ్డి, పలువురు స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఆదిమూలపును కలిసిన ఇండ్ల కోటేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, కొండేపి వైసిపి ఇన్‌చార్జ్ ఆదిమూలపు సురేష్‌ను సోమవారం సింగరాయకొండ క్యాంపు కార్యాలయంలో వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ, రెవరెండ్ ఇండ్ల కోటేశ్వరరావు, కొండేపి సెల్ అధ్యక్షులు రెవరెండ్ మిడసల అశోక్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. దేవుడు దీర్ఘాయుష్షుని ఇవ్వాలని ఆయుష ఆరోగ్యాలు ఇవ్వాలని దేవున్ని ప్రార్థించారు.

## పంట పొలాల్లో వర్షపునీరు నిల్వ ఉంచరాదు

### రైతులకు ఏవో అవగాహన



జరుగుమల్లి, మేజర్ న్యూస్: పంట పొలాల్లో నీళ్లు ఉంచ రాదని మండల వ్యవసాయశాఖ అధికారి ఐ.కాశీవిశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నర్సింగ్ హెూల్ గ్రామంలో దిత్వ తుఫాన్ పంట వల్ల కురిసిన వర్షంకు పంట పొలాలలో నీళ్లు ఉండటం గమనించి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతును ఉద్దేశించి మాట్లాడుతూ నీరు నిల్వ ఉండటం వల్ల పంట దెబ్బతింటుందని ఆయన పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

### – మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అన్నారు. సోమవారం సిఎస్‌పురంలో జరిగిన పింఛన్లు పంపిణీలో పలువురు నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తూ సంక్షేమపాలన అందిస్తున్నట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రజలకు వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.